అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 335 | 14-01-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2

## ఆగని బంగారం పరుగులు

వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు మంగళవారం కూడా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండిపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారు. డాలర్‌తో పోల్చు కుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల డిమాండ్‌కు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,42,160కి చేరింది.




# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు.

వార్త 4లో

## జనగామ జిల్లాలను రద్దు చేస్తే అగ్నిగుండమే

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి హెచ్చరిక

జనగామ, జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.



జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను కలిపి తిరిగి వరంగల్ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు నాయుని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరన్నారు. జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెడతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇప్పుడు ఏకంగా జిల్లానే లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.



2

## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. అమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. అమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు.

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

2లో..



ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

- ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి.



వార్త 2లో



2

## సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు
రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు
నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు

## సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

**ఆవేశంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా**
**సికింద్రాబాద్‌పై రాజీలేని పోరాటం చేస్తాం**
**ఈ నెల 17న శాంతి ర్యాలీ చేపడుతున్నట్లు తలసాని ప్రకటన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో. దీనిపై తలసాని స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు.



వార్త 2లో




2

## గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో సోదాలు

సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యకు చెందిన జాఫర్‌ఘడ్ ప్రాంతంలోని మాఇల్లు అనే పేరుతో ఉన్న అనాథశ్రమంలో మంగళవారం ఉదయం నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోదాలు నిర్వహించారు.

## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా కైట్ ఫెస్టివల్

### దాదాపు 19 దేశాల నుంచి కైట్ ప్లేయర్స్ హాజరు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కనువిందు చేసే కైట్లు, నోరూరించే స్వీట్లతో.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెలంగాణా పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దాదాపు 19 దేశాల నుంచి కైట్ ప్లేయర్స్ హాజరయ్యారు. ఇక దేశంలోని వివిధ నగరాలకు చెందిన దాదాపు 50 మంది నేషనల్ కైట్ ప్లేయర్స్, జంట నగరాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన యువత సైతం భారీగా ఈ పంతగులు ఎగురవేసే కార్యక్రమానికి హాజరైంది. చిన్న స్థాయి నుంచి భారీ గాలి పటాలను పరేడ్ గ్రౌండ్స్ నుంచి ఎగురవేస్తున్నారు. థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, నైజీరియా, కెనడా, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, స్విట్జర్లాండ్, మలేషియా తదితర దేశాలకు చెందిన కైట్స్‌తో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇవి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి.

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ది చెబుతాం

### ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం

### భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత

### షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే

### మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.



## ఆగని బంగారం పరుగులు

### రోజురోజుకూ గరిష్ఠ ధరలు నమోదు

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు మంగళవారం కూడా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండిపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల డిమాండ్‌కు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,42,160కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,310కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,42,310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,30,460కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరిగాయి.

## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

### 25శాతం సుంకాల విధిస్తామని తాజాగా హెచ్చరిక

### ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖామేనీ

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. అమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. అమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

## సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

### ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు

### రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

## గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో సోదాలు

### బృందాలుగా ఎన్ఐఏ అధికారులు తనిఖీలు

జనగామ అక్షరకలం ప్రతినిధి

సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యకు చెందిన జాఫర్‌ఘడ్ ప్రాంతంలోని మాఇల్లు అనే పేరుతో ఉన్న అనాథశ్రమంలో మంగళవారం ఉదయం నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎన్ఐఏ సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనాథాశ్రమంలో మంగళవారం ఉదయం నుంచే ఎన్ఐఏ అధికారులు బృందాలుగా విడిపోయి.. ఆశ్రమంలోని రికార్డులు, కంప్యూటర్లు, ఇతర పత్రాలను నిశితంగా పరిశీలించారు. ఎన్ఐఏ సోదాలు చేస్తుండటంతో మీడియా ఆ ప్రాంతానికి చేరుకుంది. అయితే సోదాలు జరుగుతున్న సమయంలో సమాచారం బయటకు రాకుండా మీడియాను లోపలికి అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇన్నయ్యను ఎన్ఐఏ ఇప్పటికే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. రిమాండ్‌లో ఉన్న ఇన్నయ్యను ఎన్ఐఏ విచారిస్తోంది. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో భాగం గానే ఇన్నయ్యకు సంబంధించిన అనాథాశ్రమంలో జరిగే కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు తదితరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. జనగామ జిల్లా జాఫర్‌గఢ్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు సంచలనం రేపుతున్నాయి. ఎన్ఐఏ అధికారులు ఒక అనాథాశ్రమంపై దృష్టి సారించడం, 'ఉపా' చట్టం కింద చర్యలు తీసుకోవడం ఈ కేసు తీవ్రతను తెలియజేస్తోంది.

## రైలుపట్టాలపై గర్భిణి ప్రసవం

పార్వతీపురం,

: రైలు పట్టాలపై ఓ నిండు గర్భిణి ప్రసవించిన సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటు చేసుకుంది. తల్లీబిడ్డా క్షేమంగా ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వారిని వెంటనే సమీప ఆస్పత్రిలో చేర్పించారు. వివరాల్లోకి వెళితే..ఒడిశాలోని బరంపూర్‌కు చెందిన ప్రియ పాత్ర.. నిండు గర్భిణీ. కొద్ది రోజుల్లో ఆమెకు నెలలు నిండనున్నాయి. మంగళవారం ఉదయం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె సూరత్‌కు బయలుదేరింది. ఈ క్రమంలో రైలులో పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో సహచర ప్రయాణికులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ విషయాన్ని టీసీ ద్వారా గార్డుకు తెలియజేశారు. పార్వతీపురం సమీపంలోకి రైలు వచ్చే సరికి.. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీంతో సమీపంలోని బెలగాం స్టేషన్ వద్ద రైలును అత్యవసరంగా నిలిపివేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, మహిళా ప్రయాణికుల సహాయంతో రైలు నుంచి ప్రియా పాత్రను కిందకు దింపారు. తర్వాత.. రైలు పట్టాల పైనుంచి ఆమెను దాటిస్తుండగా.. ఆమెకు నొప్పులు అధికమయ్యాయి. ఇంతలో పట్టాలపైనే ఆమె ప్రసవమయింది. అనంతరం.. తల్లీబిడ్డను ఆమె కుటుంబ సభ్యులతో కలిసి స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్టు వైద్యులు వెల్లడించారు. దీంతో ప్రియ పాత్ర కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

### ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే

### అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి

### వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే

### ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

### ఆవేశంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా

### సికింద్రాబాద్‌పై రాజీలేని పోరాటం చేస్తాం

### ఈ నెల 17న శాంతి ర్యాలీ చేపడున్నట్లు తలసాని ప్రకటన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో. దీనిపై తలసాని స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు తలసాని మాట్లాడుతూ.. 'సికింద్రాబాద్‌ను ముక్కలు ముక్కలుగా చేస్తే ముక్కలుగా చేస్తా' అనే మాటల్లో ఆవేశం తప్ప వేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారంటే తనకు గౌరవం ఉందని ఆయన తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం తప్ప వేరే ఉద్దేశం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలుసుకోవాలని సూచించారు. 220ఏళ్ల చరిత్ర గల సికింద్రాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్రలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ప్రకటించి తీరాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిరసనగా ఈ నెల 17న భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు సాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటన సాధించేందుకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌ను ముట్టుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. కానీ సికింద్రాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లు మల్కాజిగిరి జోన్లో కలిపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు తలసాని. అలాగే సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్‌లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్‌లో చేర్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలోనే ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రకటన ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ విమర్శించారు.

## గ్రామాల్లో మొదలైన సంక్రాంతి సందడి

### పట్టణాల నుంచి పల్లెలకు చేరుకున్న జనాలు

### ఊరూరా ముగ్గులు, గొబ్బెమ్మలతో కొత్త కళ

### కోడి పందాలకు బరుల ఏర్పాట్లలో కొందరు బిజీ

విజయవాడ,

:సంక్రాంతి అంటేనే సంబరాల పండుగ. ఇంటింటా పిండివంటల సువాసనలు, ముంగిట ముగ్గులు, ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు, వీధుల్లో హరిదాసుల గానాలు.. ఈ అన్నింటితో గ్రామాలు కళకళలాడిపోతుంటాయి. సంక్రాంతి సందడితో ఇప్పుడు ఏపిలోని గ్రామాలు సందడిగా మారాయి. అప్పుడే గ్రామాల్లో కొత్త శోభ కనిపిస్తోంది. ముగ్గులు, గొబ్బెమ్మలు ఆకర్శణీయంగా దర్శనమిస్తున్నాయి. పట్టణాల నుంచి వచ్చిన వారితో గ్రామాల్లో పలకరింపులు, ముచ్చట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో సంక్రాంతి సందడి ఊపందుకుంది. బసవన్న విన్యాసాలు, కర్రసాము, కత్తిసాము, డప్పు కళాకారులు హోరెత్తించే ప్రదర్శనలు, కోలాటం, పులివేషాలు.. ఇలా ప్రతి మూలా ఓ సంబరం కనిపిస్తుంటుంది. అన్నింటికీ మించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది కోడి పందేలు. గ్రామీణ సంస్కృతిలో కోడి పందేలు, ఎడ్ల పందేలు కేవలం ఆటలు మాత్రమే కావు. అవి ఓ ఉత్సవం, ఓ వేడుకలా సాగుతాయి. ఈవీటి కోసం అప్పుడే బరులు సిద్ధం చేసుకున్నారు. భోగి నుంచి కనుమ వరకూ పల్లెల్లో జరిగే ఈ పందేలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాదు.. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచీ జనం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్న తెలుగువారిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందాయి. అక్కడి పందేల హడావిడి, ఏర్పాట్లు, గెలుపు ఓటముల ఉత్కంఠ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. కొందరికి ఇది సంప్రదాయం, మరికొందరికి వినోదం, ఇంకొందరికి గెలుపు ఓటముల ఉత్కంఠ. ఈ పందేలతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుంది. అయితే.. ఇటీవలి కాలంలో కోడి పందేల్లో మనుషులు గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. కోడి కత్తులు ప్రేక్షకులకు తగలడం, గొడవలు జరగడం.. దీనివల్ల దాడులకు దిగడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఈ సంప్రదాయం ఇప్పుడు భద్రతా కోణంలో పెద్ద చర్చకు దారితీస్తోంది. కాబట్టి ఈ కోడి పందేల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

## సందడిగా నారావారిపల్లె

### పలు అభివృద్ధి పనులకు చంద్రబాబు శ్రీకారం

### ఆటలు, రంగువల్లులతో అలరించిన పోటీలు

### గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం

తిరుపతి, అక్షరకలం ప్రతినిధి

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం నారావారిపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పలు ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా రంగంపేట – భీమవరం నుంచి లింగేశ్వరాలయానికి వెళ్లే తారురోడ్డును సీఎం ప్రారంభించారు. అలాగే చంద్రగిరి మండల ప్రజలకు సాగునీరు.. తిరుమల, తిరుపతికి తాగునీరు అందించేందుకు నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణ్ డ్యామ్‌కు కృష్ణా జలాలను తీసుకురావడానికి రూ.126 కోట్లతో మూలపల్లి చెరువు వద్ద శంకుస్థాపన చేశారు.స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించి 4.2 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్లాంటేషన్, డ్రోన్‌ను ఉపయోగించి మందులు పిచికారీ చేయటాన్ని ప్రారంభించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నూతన భవనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, రుయా ఆసుపత్రులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కాగా.. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లికి విచ్చేశారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తదితర కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన వినోదాత్మక క్రీడలు, ముగ్గుల పోటీలు, రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలతో పాటు క్రీడా పోటీలను చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ఈ దంపతులు బహుమతులు అందజేశారు. నారావారిపల్లికి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు క్రీడల్లో పాల్గొన్నారు. ఒక్కో స్కూల్ పిల్లలతో వేరు వేరుగా చంద్రబాబు దంపతులు గ్రూప్ ఫొటో తీసుకున్నారు . అందరితో పాటు నారా, నందమూరి కుటుంబాలకు చెందిన పిల్లలు గ్రామీణ క్రీడల్లో పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో కాంగ్రెస్ వార్

## చేనేత కార్మికుల సమస్యలపై అమరణ దీక్షలో పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



అక్షర కలం న్యూస్: (చౌటుప్పల్)

మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలం,పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి చేనేత రుణాలు మాఫీ కై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న చేనేత కార్మికులను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులురాలు పాల్వాయి స్రవంతితో పాటు కలిసి, పరామర్శించి,మద్దతుగా దీక్ష లో పాల్గొన్న భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల లో 24 పోలింగ్ కేంద్రాలు



చిట్యాల : అక్షర కలం

రానున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రోజున పోలింగ్ స్టేషన్ల వివరాలను చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం చిట్యాల లో మొత్తం ఓటర్లు 12 118 ఓట్లు , 12 వార్డులుగా విభజించారు. ప్రతి వార్డుకి సగటు 505 ఓటర్లకు గాను ఒక పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 24 పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఎన్నికలను సజావుగా జరపటానికి పక్కా ప్రణాళికలు వేస్తున్నామని కమిషనర్ దండు శ్రీను తెలియజేశారు.

## డబుల్ బెడ్ రూమ్ నిర్మించి పేదల ఇస్తాం : ఎమ్మెల్యే వేముల వీరేశం



అక్షర కలం చిట్యాల

చిట్యాల పట్టణంలో 240 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు త్వరలోనే అందిస్తామని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం రోజున చిట్యాల పట్టణంలోని ఒకటో వార్డును ఆయన పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ డంపింగ్ యార్డ్ ను జనావాసానికి దూరంగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. శివనేనిగూడెంలో ఇండ్లు లేని పేద ప్రజలు చాలామంది ఉన్నారని గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పాలనలో ఒకరి కూడా ఇల్లు ఇవ్వలేకపోయారని , ఈ మార్చి నెలలో 60 ఇందిర మైండ్లు శివనేనిగూడెం ఆయన ఒకటో వార్డుకు కేటాయి స్తామని అన్నారు. వీటితోపాటు గ్రామంలో ఉన్న చెరువు పూడిక ను తీస్తామని చిట్యాలలో ఉన్న అన్ని వార్డుల్లో ప్రతి పేదవారికి ఇల్లు ఇచ్చే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, చిట్యాల మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెం కటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు, పోకల దేవదాస్, చిన్న మల్లయ్య,, మారగోని ఆంజనేయులు,, గంగాపురం లింగస్వామి,, మల్లబోయిన మల్లేశం. గ్రామ ప్రజల పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడలు

### ఆరెగూడెం జట్టుకు ప్రథమ బహుమతి

అక్షర కలం : చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని కీర్తిశేషులు సోమనబోయిన నాగేష్ జ్ఞాపకార్థంగా తెలంగాణ డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ మండల స్థాయి ఆటల పోటీలో ఆరగుడం గ్రామానికి చెందిన కబడ్డీ జట్టు ప్రథమ బహుమతి, తాళ్ల వెల్లంల గ్రామం ద్వితీయ బహుమతి పొందారు. వాలీబాల్ ఆటవి భాగంలో ఉరుమడ్ల గ్రామ జట్టు ప్రథమ బహుమతి సాధించారు. ఈ ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఉరుమడ్ల సర్పంచ్ భాను శ్రీ బిక్షం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు సామాజిక స్నృహను, కలిగిస్తాయని, వాటి ద్వారా మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు మరియు వార్డ్ నెంబర్లు సీనియర్ క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



### ఉత్కంఠకు తెరలేపుతున్న మెదక్ జిల్లాలో రెండు సర్పంచ్ ల ఫోరం ఎన్నిక పై చర్చ

### నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వర్గంతో ఒక జిల్లా సర్పంచుల ఫోరం

### మైనంపల్లి హనుమంతరావు డిసిసి అధ్యక్షుని ఆధ్వర్యంలో మరొక వర్గంతో జిల్లా సర్పంచుల మరో ఫోరం

### రాష్ట్ర సర్పంచ్ ల సంఘ నేతలు ప్రత్యేక చొరవ చూపాలనేది నాయకుల వాదన

### నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిక

### మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుల్లో ఐక్యత కరువైంది

### మెదక్ జిల్లా కార్యవర్గంపై రాష్ట్ర కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా నాయకులు పంతాలతో ఈర్షలతో పార్టీని బలహీనపరచోదని కార్యకర్తల ఆవేదన

### సందిగ్ధంలో పడ్డ పార్టీ కార్యకర్తలు

### ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నా మెదక్ జిల్లా నాయకులు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో రాజుకుంటున్న వైరం

నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి13

మెదక్ జిల్లాలో ఉత్కంఠకు తెర లేపుతున్న మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం పదవులు జిల్లాలో ఒకే పార్టీ నుండి రెండు జిల్లా ఫోరంలను ఎన్నుకోవడంపై జిల్లా రాజకీయాల్లో పెద్ద దుమారమే లేపుతుంది నేడు రాజకీయాల్లో ఫోరంపదవులకు డిమాండ్ పెరిగింది నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వర్గంతో ఒక జిల్లా సర్పంచ్ల ఫోరం ఎన్నిక జరిగింది అధికారికంగా జిల్లా సర్పంచుల ఫోరం ఏర్పడ్డ తర్వాత మైనంపల్లి హనుమంతరావు డిసిసి అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో మరొక వర్గంతో జిల్లా సర్పంచుల మరొక ఫోరం ఏర్పాటు చేశారు జిల్లాలో రెండు సర్పంచ్ల ఫోరంపై జిల్లా అగ్ర నేతలు సుదీర్ఘ ఆలోచన చేయాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా వారిపైన ఉందన్నారు జిల్లా మండల ఫోరం ఇవి ప్రాతినిధ్య సంస్థలు మాత్రమే జిల్లాలో సర్పంచుల సమస్యలు ఏవైనా తలెత్తినప్పుడు పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం వేదిక నుండి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది గ్రామ అభివృద్ధి సమస్యలు కావచ్చు సర్పంచులకు వివిధ కారణాల వల్ల ఏర్పడే సమస్యలకు ఈ జిల్లా ఫోరం అనేది ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక పరిష్కార వేదిక జిల్లా ఫోరం పదవులపై నెలకొన్న సమస్యకు పరిష్కార దిశగా రాష్ట్ర సర్పంచ్ల ఫోరం సంఘ నేతలు ప్రత్యేక చొరవ తీసుకోవాలనేది నాయకుల మరో వాదన ఈ సమస్యపై సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యవర్గం తక్షణమే స్పందించి పరిష్కారానికి దారి చూపాలని మరికొందరీ నాయకుల వాదన జిల్లాలో నాయకులంతా ఐక్యమత్యంగా కలిసికట్టుగా ఉండి ఒక జిల్లా సర్పంచ్ల ఫోరం ఉండేలా చూడాలన్నది పార్టీ కార్యకర్తల ఆకాంక్ష అని తెలిపారు మెదక్ జిల్లాలో కొన్ని నెలల నుండి కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలికగా ఏర్పడి జిల్లాలో కొంతమంది అగ్ర నేతలు ఒకవైపు మరి కొంతమంది అగ్ర నాయకులు మరోవైపు పార్టీలో నాయకుల మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నప్పటికీ కాలక్రమమైన ఒకదాని తర్వాత ఒకటి వరుసగా సమస్యలు తెరపైకి వస్తున్నాయి అందులో భాగంగా ఒకటి డిసిసి అధ్యక్షుని పదవి విషయంలో నేడు పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత జిల్లా సర్పంచ్ల ఫోరం మరోసారి తెరపైకి వచ్చింది ఒకే పార్టీలో నాయకులు వర్గాలుగా ఏర్పడడం వలన సమన్వయ లోపం కచ్చితంగా ఉంటుంది అదేవిధంగా జిల్లాలో అభివృద్ధి కూడా కుంటుపడుతుంది జిల్లాలో పార్టీ క్యాడర్ ను కాపాడుకునే అంశంలో నిర్లక్ష్య వైఖరికి దారితీస్తుందన్న సరికొత్త ఆరోపణలు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే జిల్లా నాయకులు కలిసికట్టుగా ఒక జట్టుగా ఉండకపోవడం అనేది గొప్ప ప్రశ్నార్థకం? మెదక్ జిల్లా కార్యవర్గంపై రాష్ట్ర కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలి గత కొన్ని నెలలుగా జిల్లా పార్టీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్న ధోరణిలో ఉన్న రాష్ట్ర కమిటీ పట్టించుకోకపోవడం గొప్ప దుష్పరిణామం జిల్లాలో ఎంతోమంది అగ్ర నేతలు ఉన్నప్పటికీ పార్టీలో వర్గాలు ఏర్పడటం వలన పార్టీ నాయకుల సంఖ్య పలుచబడడమే అగ్ర నాయకుల వర్గంలో మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు ప్రభుత్వ కార్యకలాపాల్లో రెండు వర్గాలు ఒక వేదికపై ఉండకపోవడమనేది. గమనార్హం రాజకీయాల్లో ఇదొక వివాస్పదమైన దృశపర్ణామమే జిల్లాలో పార్టీలో ఈ రెండు వర్గాల వలన అనేక సమస్యలకు పునాది అవుతున్నాయి అధిష్టానం మేరకు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది వర్గాలుగా ఏర్పడ్డ నాయకుల వల్ల జిల్లా వ్యాప్తంగా సందిగ్ధంలో పడ్డ కార్యకర్తలు పార్టీలో ఈ రెండు వర్గాలు ఒకటి కానంతవరకు ఒకదాని వెంట మరొకటి సమస్యల వలయంగా మారుతుంది అంటున్న పార్టీ నేతలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్న మెదక్ జిల్లా లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు గత ప్రభుత్వం ముఖ్యంగా నిర్లక్ష్యం వ్యవహరించిన పథకం నూతన రేషన్ కార్డుల ఊసే ఎత్తని గత ప్రభుత్వ వైఖరి చాలా పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రజలకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల పాత్ర విఫలం అయితుందని చెప్పవచ్చు జిల్లా లో రెండు సర్పంచుల ఫోరమ్ ఎన్నికపై వాడి వేడిగా చర్చలు జరుగుతున్నాయి జిల్లా పెద్ద నాయకుల పంతలు ద్వేషాలు పార్టీ ప్రమాదంలోకి వెళ్లిపోయే అవకాశాలకు దారితీస్తుంది అందరూ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యమత్యంగా అన్ని విషయాల్లో పార్టీని బలోపితం చేయడానికి సమన్వయంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో ప్రజాసేవలో ఉన్నప్పుడు నాయకులను ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారు నాయకులు ప్రజలను అదమరిస్తే మాత్రం అడ్రస్ గల్లంతు అయ్యేలా రాజకీయ గుణపాఠాలు కూడా ప్రజల నుండి ఎదుర్కోవాల్సిన దుష్పరిణామాలు కూడా చూడాల్సి వస్తుంది





జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో రాజుకుంటున్న రాజకీయ వైరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ మెదక్ జిల్లాలో కొన్ని నెలలుగా కాంగ్రెస్ నేతలు రెండు వర్గాలుగా ఏర్పడి ప్రజాసేవలో ముందు ఉండాల్సిన నేతలే రెండు కూటములుగా ఏర్పడి ఎవరికివారు ప్రజాసేవ చేస్తున్నామని పార్టీని బలోపితం చేస్తామని కార్యకర్తలను కాపాడుకునే కర్తవ్యం బాధ్యత మాపైన నిరంతరం ఉంటుంది అంటూనే జిల్లా నాయకులు ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో రాజిరెడ్డి వర్గం పాల్గొంటే జిల్లా డిసిసి వర్గం దుమ్మా కొడుతుంది ఈ తీరు అనేక కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా ఎల్లప్పుడూ కనిపిస్తూనే ఉంటుంది జిల్లాలో ఈ రెండు వర్గాలు పంతాలకు పట్టింపులకు స్వస్తి చెప్పినప్పుడే జిల్లా అభివృద్ధి పథంలో జరుగుతుంది తప్ప నాయకులు రాజకీయ సొంత లాభాల కోసం మాత్రమే రాజకీయం చేసినట్టు తెలియకనే తెలిసినట్టు ప్రజల్లో దుష్ప్రచారాలకు దారితీస్తుంది

కాకుండా పార్టీ బలహీన పడటానికి పతనం అవ్వడానికి ఇలా కారణాలు కనిపిస్తూనే ఉంటాయి జిల్లా ఫోరంపై రాష్ట్ర నాయకులు తప్పకుండా ఈ సమస్య పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నది ఇరువురి వాదన మెదక్ జిల్లా నాయకుల్లో పంతాలు ఈర్షలతో పార్టీని బలహీనపరచోద్దని కార్యకర్తల ఆవేదన జిల్లాలో కాంగ్రెస్ అగ్ర నాయకుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ వర్గాలుగా ఏర్పడటం వలన బలహీనపడి పార్టీ నాయకులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలి కానీ నాయకులు పంతాలు పట్టింపులు బేషాజాలకు తావు లేకుండాలేకుండా కలిసికట్టుగా కృషి చేయాలి జిల్లా అగ్ర నాయకులు ఒక వర్గం అయితే మరో

జిల్లాలో సుమారుగా వారం రోజులు గడిచిన కొలిక్కిరాని జిల్లా సర్పంచ్ల ఫోరం పదవుల ఎన్నికపై జిల్లా పరిషత్ లో రెండు కార్యవర్గాలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తాయని ఉత్కంఠ భరితమైన ఫోరం పదవుల ఎన్నికల గురించి ఇంకా ముగింపు రాకపోవడంపై అనేక చర్చలకు దారితీస్తుంది జిల్లాలో ఫోరం ఎన్నికపై ఒక హాట్ వార్ జరగడం ఖాయం ఇకనైనా కూటములుగా ఏర్పరిచి రెండు సర్పంచ్ ఫోరమ్లను ఎన్నిక చేసిన పార్టీ అగ్రనేతలు ఇప్పటికైనా దీర్ఘాలోచనతో జిల్లాలో ఒక జిల్లా సర్పంచుల ఫోరం ఎన్నిక ఒక కార్యవర్గం ఉండేలా నాయకులు ఏర్పాటు చేయాలన్నదే మరికొందరి నాయకుల వాదన మరియు ప్రజా నాయకుల అభిప్రాయం

## గ్రామం అభివృద్ధి ద్వేయంగా దూసుకుపోతున్న సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి

అత్మకూరు (ఎం)అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని మోదుగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళు తున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్య తన సమస్యగా భావిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రోజు ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని సింగారం గ్రామం నుండి మోదుగుంట వచ్చే డాంబర్ రోడ్డు చుట్టు ఉన్న చెట్లను, చెత్తను డోజర్ తో క్లీన్ చేశారు.ఎలుకబాయి నుండి మోదుగుంట నుండి మోరీపీరాల వచ్చే దారి గుంటల్ మయంగా ఉండడంతో కనిపించకుండా ఉన్న గుంతలను 150 ట్రిప్పులు మట్టి పోసి డోజర్లు,జెసిబి తో క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మెంబర్ సోలిపురం తిరుమల్ రెడ్డి, మామిడి అంజిరెడ్డి, సోలిపోలం రవీందర్ రెడ్డి, చరణ్ ,అంజిరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ నరేందర్ రెడ్డి, యూత్ నాయకులు సోలీపురం ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## చిట్యాల లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలను మంగళవారం రోజున ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయం ముందు భోగి మంటలు వెలిగించారు, హరిదాసు సంకీర్తనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గంగిరెద్దు ఆటలు , విన్యాసాలు ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడమే కాకుండా , మన సాంప్రదాయాలను కాపాడుకునే ఉద్దేశంతో సంక్రాంతి సంబరాలు నిర్వహించామని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో రైతులు సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించుకుంటారని కొత్త పంటలతో గ్రామాలు కలకలాడుతాయన్నారు. అంతేకాకుండా కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండి ఈ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు పట్టణంలోని మహిళలు, చిన్నారులు చిట్యాల పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ హాస్పిటల్లో ఉద్యోగులు ప్రసవించడం ద్వారా ప్రభుత్వ హాస్పిటల్స్ పై ప్రజలకు నమ్మకం కల్గుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.



సూర్యాపేట అక్షర కలం

నేరేడుచర్ల ప్రభుత్వం ఆస్పత్రి లో ఆయుర్వేద డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శృతి మంగళవారం ఉదయం ( ఈరోజు )నేరేడుచర్ల పి హెచ్ సి లో పండంటి ఆడ శిశువు కు జన్మనిచ్చింది.ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి పి హెచ్ సి లో ఉన్న శృతి ని అభినందించి బేబీ కిట్ ను అందజేశారుకలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎంహెచ్ఓ వెంకటరమణ,డాక్టర్ నాగిని, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీల్డ్ టెండర్లకు ఆహ్వానం

### అదనపు కలెక్టర్ కె.సీతారామరావు


అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

సూర్యాపేట జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో నిర్వహించనున్న 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు అర్హులైన అభ్యర్థులు, సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు, సంస్థలు ఈ నెల 17 న ఉదయం 11 గంటలకు, సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లోని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హాజరుకావాలని ఆయన కోరారు. వివరాలకు 9885627131 ఫోన్ నంబర్లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
సంపాదకీయం...

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

**నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్‌ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు.**



ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్‌ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం–నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం– నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం– నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం– నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిలేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

## రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
## సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
## మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క




హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గ్దదెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.












అక్షరకలం
తెలుగు దినపత్రిక




# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సింగూర్ జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రౌండ్ వాటర్ నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు, జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. బోర్వెల్ పంప్‌సెట్ల పూర్తి వివరాలు సేకరించి, మరమ్మతులకు అవసరమైన బోర్లను వెంటనే రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు తలెత్తకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

**క్రీడా సదుపాయాలపై సమీక్ష :**

అంతకు ముందు యువజన సంక్షేమ ః క్రీడల శాఖ, ఈఈ పీఆర్, వైద్య శాఖ అధికారులతో క్రీడా సదుపాయాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేసి, నైపుణ్యం గల సిబ్బందిని నియమించి ఏడాది పొడవునా నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియంలోని




జిమ్‌లో పాడైన క్రీడా పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, స్టేడియం మరమ్మతుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాలలో సీఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

**అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, మరమ్మతులు**

అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, చిన్న మరమ్మతులపై ఏసీఎల్‌బీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూ ఓ), విద్యుత్ శాఖ ఎస్ఈ, సీపీఓ, ఈఈ పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సదుపాయం లేని అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, భవనాల్లో అవసరమైన చిన్న మరమ్మతులు పూర్తి చేసి పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

**సదరన్ క్యాంపులు, పరీక్షలపై సూచనలు:**

సదరన్ క్యాంపుల్లో పరీక్షలు పూర్తయిన వారికి కార్డులు ఆలస్యం లేకుండా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి అందించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సదరన్ క్యాంపు పరీక్షలకు వచ్చే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, యువజన సంక్షేమ క్రీడా శాఖల అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్ ఈ మిషన్ భగీరథ రఘువీర్, ఈఈ మిషన్ భగీరథ పషా, ఇరిగేషన్ ఎస్సీ భీమ్, ఈఈ పి ఆర్ యుగంధర్, డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డిడి గ్రౌండ్ వాటర్ మోహన్, ఎలక్ట్రిసిటీ ఎడి లావణ్య, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గ సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన మంత్రి పోగులేటి.

పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలం లోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు, వార్డు నెంబర్స్ ను సన్మానం చేసిన..... తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు ఘనంగా సన్మానించారు.సత్తుపల్లి పట్టణంలోని రాణీ సెలెబ్రేషన్స్ లో జరిగిన ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్ లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా,(అక్షర కలం న్యూస్):-**



నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్ని పార్టీల నాయకులకు కార్యకర్తలకు అన్ని మండలాల్లోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు మిత్రులకు బంధువులకు శ్రేయోభిలాషులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల నడుమ సంక్రాంతి వేడుకలు వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ప్రతి కుటుంబంలో ఈ సంక్రాంతి వెలుగులు నింపాలని అష్ట ఐశ్వర్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని వేడుకుంటున్నారని ఆయన తెలిపారు.

## ఆన్లైన్ టెండర్ పక్రియను రద్దు చేస్తే ఆందోళనలు

**అక్షర కలం ప్రతినిధి, మందమర్రి జనవరి 13:**



పట్టణంలో పలు అభివృద్ధి పనుల అమలులో ఆన్ లైన్ టెండర్ లను పిలిచి రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఇది మంత్రి కి తెలిసి జరుగుతున్న తాతంగమా అని ఆన్లైన్ టెండర్ విధానాన్ని రద్దు చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె రవీందర్ తెలిపారు. మంగళవారం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మెరకు అభివృద్ధి పనుల అమలులో మంత్రి వివేక్ పూర్తిగా విఫలమయ్యారని, పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన లకే పరిమితమయ్యారని ఆరోపించారు. పట్టణంలో పనులపై ఇక్కడి కాంట్రాక్టర్ లను కాకుండా చెన్నూరు కాంట్రాక్టర్ లకు పనులు అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నారని, ఇక్కడి కాంట్రాక్టర్ లు పనులు చేయరా అని ప్రశ్నించారు. హూటా హూటిన డబుల్ బెడ్ రూమ్ లు నిరుపేదలకు అమలు చేసినప్పటికి వారికి మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యాయులు మేడిపల్లి సంపత్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇఎల్ వి సొంత నిధులతో పాఠశాల వంటగది నిర్మాణం

**అక్షర కలం న్యూస్:( చౌటుప్పల్)**

చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రామ ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ ఇఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సోమవారం వంటగది నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 24 గంటల్లోనే ఉదయమే పాఠశాల వంటగది నిర్మాణ పనులను తన సొంత నిధులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ, ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ ఒక్క రోజులోనే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్, ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాసు,అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి,వార్డు సభ్యులు నక్క జయసుధ, పాలమాకుల పుష్ప,ఆడెపు గణేష్, భీమిడి రజిత సందీప్, బోనంపాటి స్వాతి బాలరాజు, నాయకులు బోదాసు నరేష్, కోర్పూర్ లింగయ్య, బోదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరితగతిన నిర్మించాలి .. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి13**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ గ్రేటర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..జిల్లాలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ అధికారులు ఉన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

**ప్రమాదాలు నివారించడమే లక్ష్యం**

**పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 13 అక్షర కలం**

రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్,అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జి .కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి, రిబ్కా - సంతోష్, వార్డు సభ్యులు , ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**అక్షర కలం న్యూస్:( చౌటుప్పల్)**

చౌటుప్పల్ మండలందామేర గ్రామానికి చెందిన బోరం కౌసల్య కు మునుగోడు సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన కల్యాణ లక్ష్మి ఒక లక్ష (100000/-) రూపాయల చెక్కును మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు దామేర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్కి దిలీప్ మున్సిపల్ నాయకులు రావుల స్వామి చింతల సాయిలు బత్తుల విప్లవ్ పెదగొని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**అక్షర కలం న్యూస్:(చౌటుప్పల్)**



చౌటుప్పల్ విద్యానగర్ కాలనీ లో జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జిల్లా ఐద్వా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియాంక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక విచ్చేశారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల్లో ఎన్నో తెలివితేటలు సృజనాత్మకత ఉన్నాయని వాటిని వెలికి తీయాలని కేవలం వంటింటికి మాత్రమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని ఆడవారు ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ వహించొద్దని ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకించాలని ప్రభుత్వాలు ఉచిత విద్య అందరికీ అందుబాటులో ఉండాలని అంతేకాక ఆడపిల్లల్ని పుట్టనిద్దాం పెరగనిద్దాం అని వివరించారు అంతేకాక మహిళల హక్కులు యధావిధిగాఅమలు చేయాలని వారికి చదువుకునే హక్కు ఉద్యోగం చేసే హక్కు ఉందని, ముగ్గులు వేసిన మహిళా మణులను చాలా అందంగా వేసి వారి యొక్క ప్రతిభను చాటుకున్నారని చెప్పారు. తర్వాత ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కమిటీ తరపున ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నామని మహిళలు అని రంగాల్లో రాణించాలని ఐత్వ జాతీయ మహాసభలలో మహిళా మణులు పాల్గొనాలని మహిళా హక్కుల్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని మనువాదాన్ని తిప్పి కొట్టాలని మనువాదం మహిళల హక్కులను అణచివేస్తుంది ఇప్పటికీ కొంతమంది బాలికలు చదువుల మధ్యలో ఆపేసి ఇంటికి పరిమితం అవుతున్నారని, అతివల అందరూ వారి హక్కుల్ని కాపాడుకోవాలని తెలియజేశారు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు జయమ్మ, రేష్మ,రజిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

**అక్షర కలం న్యూస్:( చౌటుప్పల్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల ఆధ్వర్యంలో దిన చర్య పుస్తకం(డైరీ)ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమం నకు సంఘం అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. నూతన డైరీ ని చౌటుప్పల సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య స్వాగతఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ తో పాటు కాలమానిని మరియు సంఘ సంవత్సర ప్రణాళికలు ఆవిష్కరించడం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగులకు ఆఫీసర్ భోగి పర్వదిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య, సంఘ ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు, ప్రచార కార్యదర్శి నారగోని కృష్ణ గౌడ్ సభ్యులు బద్ద వసంత,సబ్ ట్రెజరీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఓటర్ల తుది జాబితా విడుదల



అక్షరకలం, చండూరు

మున్సిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో చండూరు మున్సిపాలిటీకి సంబంధించి ఓటర్ల తుది జాబితాను అధికారులు సోమవారం నాడు అధికారికంగా విడుదల చేశారు. ఈ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 10 వార్డులలో కలిపి 5,652 మంది పురుషులు, 5,717 మంది మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్‌తో కలిపి మొత్తం 11,370 మంది ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ప్రకటించారు. వార్డుల వారీగా చూస్తే అత్యధికంగా 9వ వార్డులో 1,305 మంది, 8వ వార్డులో 1,006 మంది ఓటర్లు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ముసాయిదా జాబితా ప్రదర్శించిన సమయంలో ఓటర్ల పేర్లు ఒక వార్డులో ఉండాల్సింది పోయి మరొక వార్డులో నమోదయ్యాయని రాజకీయ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు మొత్తం 128 ఫిర్యాదులు అందగా, అధికారులు వాటన్నింటినీ పరిశీలించి సవరణలు పూర్తి చేసిన తర్వాతే ఈ తుది జాబితాను సిద్ధం చేశారు. గతంలో 13 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఓటర్ల సౌకర్యార్థం మరియు వార్డుల విభజనను బట్టి ఈ సంఖ్యను 16 పోలింగ్ కేంద్రాలకు పెంచినట్లు, వాటి వివరాలను కూడా తుది జాబితాలో ప్రదర్శిస్తున్నట్లు కమిషనర్ స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడకారుల యొక్క ప్రతిభను వెలికితీసి పల్లె నుండి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ 2025 క్రీడా పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షర కలం సూర్యాపేట

సూర్యాపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా యువజన సర్వీస్ లు, క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ ర్యాలీకి జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై క్రీడ టార్చ్ వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దల చెరువు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమమేనని తెలిపారు. సి ఎం కప్ --2025 పోటీలు 44 క్రీడలలో సబ్ జూనియర్,జూనియర్, సీనియర్ కేటగిరిలలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ స్థాయి లో జనవరి 17 నుండి 22 వరకు, మండల స్థాయి లో జనవరి 28 నుండి 31 వరకు,నియోజకవర్గ స్థాయి లో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు,జిల్లా స్థాయి లో ఫిబ్రవరి 10 నుండి 14 వరకు అలాగే రాష్ట్ర స్థాయిల్లో ఫిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించబడతాయని సీఎం కప్ క్రీడా పోటీలపై జిల్లా యువజన సర్వీసులు,క్రీడలు,విద్యాశాఖ,మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో యువతకు అవగాహన కల్పించి అత్యధికంగా పాల్గొని క్రీడాకారులు వారి యొక్క ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అర్హత కలిగిన యువత సి ఎం కప్ --2025 పోటీల్లో పాల్గొనేందుకు. ఘ్మెస్త్ర్.వశ్రీఖుఅస్త్రుఖుఖు.స్త్రశీజ..ఱఅ పోర్టల్ లేదా గూగుల్ లో సి ఎం కప్ అని నమోదు చేయటం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోని అవార్డు లు పొందాలని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఎస్ పి కే.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత క్రీడల యొక్క ప్రతిభను రాష్ట్ర, జాతీయ, ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం పొందవచ్చని అన్నారు.యువత చదువుతోపాటు ఆటలు, పాటలు, సంస్కృతిక కార్యక్రమాలలో లాంటి ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని తల్లిదండ్రులు కుడా పిల్లలను వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీలలో యువత పాల్గొని బహుమతులు పొంది సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని





ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి,డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎల్పిఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య,ఎంపీడీవో బాలకృష్ణ, ఎం ఈ ఓ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ వేసిన కలెక్టర్

### డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచన

### ఆలస్యంగా వస్తే మేమోలు జారీ చేయాలని సూపరింటెండెంట్ కు ఆదేశం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా



మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. మంగళవారం అయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు. మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు ,సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి




వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని ? ఇన్ పేషెంట్లు? ఔట్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల



ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. వెయిటింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, టాయిలెట్స్ ప్రతిరోజు శుభ్రపరచాలని, వెయిటింగ్ హాలు కు బోర్డు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు. ధ్రువపత్రానికై యూడి ఐడి కేంద్రానికి వచ్చిన నార్కెట్ పల్లికి చెందిన సైదమ్మ, తుమ్మడం గ్రామానికి చెందిన నాగరాజులతో ఆయన మాట్లాడి ఎప్పుడు వచ్చారని? ఏ రోజు స్లాట్ ఇచ్చారని ? యుడి ఐడి లో ధ్రువపత్రాల జారీ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. 823 మందికి స్కానింగ్ నిర్వహించినప్పటికీ, పరీక్షలు నిర్వహించడం, ధ్రువపత్రాలు జారీ చేయడం ఉందని యుడిఐడి ఇంచార్జి తెలుపగా, కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని, పని వేగవంతం చేయాలని, పెండెన్సీ తగ్గించాలని ఆదేశించారు. దివ్యాంగుల ధ్రువపత్రాల జారిపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పుడు వాటిని పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని, రోజు రెండుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి స్కిన్, ఓపి, ఫిజియోథెరపీ విభాగాలను తనిఖీ చేశారు. అలాగే ఫిజియోథెరపీ కోసమై వచ్చిన హుజూర్నగర్ సమీపంలోని కాల్వపల్లి కి చెందిన నాగయ్యతో మాట్లాడరు. బిపి ఎక్కువగా ఉందని, పక్షవాతం లక్షణాలు ఉన్నందువల్ల ఆసుపత్రికి వచ్చానని చెప్పగా ఎప్పటికప్పుడు బీపీ తెలుసుకోవాలని, పక్షవాతం వంటివి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగుడు వంటివి మానేయాలని, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ ను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హాజరు ను పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా రోగులకు, డాక్టర్లకు అందిస్తున్న భోజనం పై వాకబు చేశారు. కొంతమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మేమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావును ఆదేశించారు. కాగా క్యాంటీన్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సూపరింటీండెంట్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటీండెంట్ నేత నరసింహారావు డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన తదితరులు ఉన్నారు.

# పారశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలి

### వచ్చే విద్యా సంవత్సరం నాటికీ తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనుల తనిఖీ

### ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష

### స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆదేశం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

వచ్చే విద్యా సంవత్సరం నాటికి నల్గొండ ఎస్ఎల్ బిసీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల అకడమిక్ బ్లాక్, తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎస్ఎల్ బిసి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నిరంతరం కొనసాగించాలని, ఒక్క రోజు కూడా పనులు ఆగరాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లాక్, తరగతి గదులను పూర్తి చేసి ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ ను ఆదేశించారు. ఇందుకుగాను టైం షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని నిర్దేశించిన





సమయం ప్రకారం పనులు పూర్తి చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, భవనానికి బీటలు రావడం, నాణ్యత లోపించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్మాణాలు పూర్తయినట్లుగా నిధులు సైతం విడుదల చేస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి కాంపౌండ్ వాల్ తోపాటు, పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తం భద్రతగా ఉండేలా చూసుకోవాలని ఈ ఈ ని ఆదేశించారు. మునుగోడు పాఠశాల నిర్మాణ పనులను సైతం ఇదేవిధంగా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తక్కిన నియోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల పనులకు సంబంధించిన స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈఈ బాల ప్రసాద్ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను జిల్లా కలెక్టర్ కు మ్యాప్ ద్వారా పాఠశాల బ్లాక్ లు, డార్మెటరీ, తరగతి గదులు, ప్రిన్సిపల్, సిబ్బంది క్వార్టర్స్ తదితర అన్ని వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరశురాం, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ భూసేకరణ వివరాలన్నింటిని వెంటనే అందించాలి -జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు సేకరించిన భూమి, చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్, పంపు హౌస్ లను పరిశీలించారు. ముందుగా బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్





చేరుకున్న జిల్లా కలెక్టర్ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, ఇప్పటివరకు అయిన పనులు, పెండింగ్ భూసేకరణ,ఇప్పటివరకు భూసేకరణకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ బద్రు ప్రాజెక్టు వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన భూసేకరణ పనులు, వాటికి చేసిన చెల్లింపులు, ప్రాధాన్యత క్రమంలో చెల్లించాల్సిన చెల్లింపులు, నిధులు, పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పంపు హౌస్ ను పరిశీలించి వివరాలను కనుక్కున్నారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర, డిఇలు పిచ్చయ్య, మారం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# పేదల మధ్య ఐక్యత పెరగాలి

## డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేతకు "వన్ ప్లస్ వను గన్మెన్లను కేటాయించాలి- కురుపాటి గణేష్

**అక్షరకలం, చండూరు**



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు(డిసిసి ప్రెసిడెంట్) పున్న కైలాస్ నేత ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, ఆయనకు తక్షణమే 'వన్ ప్లస్ వన్ణ (1o1) గన్మెన్లను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కురుపాటి గణేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పున్న కైలాస్ నేత నిరంతరం శ్రమిస్తున్నారని, ఈ క్రమంలో ఆయనకు భద్రతా పరమైన ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని, కైలాస్ నేత పర్యటనలు మరియు ఆయన ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే గన్మెన్లను మంజూరు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పోరాడే నాయకులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకముందే హోం శాఖ అప్రమత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని పున్న కైలాస్ నేతకు భద్రత కల్పించాలనే మద్దతు తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం

### 19న జిల్లా కేంద్రంలో నిరసన

### 11వ వార్డు లో ముగ్గుల పోటీలలో సయ్యద్ హాశం పిలుపు

**అక్షరకలం నల్గొండ**



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం, వై ఆర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ వార్డు కతా ల్ గూడ కమ్యూనిటీ హాల్ దగ్గర ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కతాల గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పేదల మధ్య ఐక్యత పెంచడం కోసం చేస్తున్న కృషిని అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి పేదల జీవితాలతో ఆడుకుంటుందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జనవరి 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించి రాష్ట్రాలకు 40 శాతం కేంద్రం 60% నిధులు కేటాయించాలని మార్పు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకపోతే భవిష్యత్తులో ప్రజా పోరాటాలు నిర్వహించి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అనంతరం ముగ్గుల పోటీలలో బహుమతి దూదిమెట్ల కళ్యాణి, ద్వితీయ బహుమతి పజ్జూరి నవనీత తృతీయ బహుమతి పాలకూరి శ్రావణ్ కుమార్, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, అవుట రవీందర్, శాఖా కార్యదర్శి పనస చంద్రయ్య, దండెంపల్లి యాదయ్య, మారయ్య, ఆవుల అనురాధ, వద్దే ధనమ్మ, దూదిమెట్ల లింగమ్మ, కాశమ్మ, న్యాయ నిర్ణేతలుగా అంగన్వాడీ టీచర్ ఉప్పల రమాదేవి, ఆర్పి పజ్జూరి మమత వ్యవహరించారు.

## రైతన్న ఆశీర్వాదం మహా భాగ్యం -పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ

### మాచన రఘునందన్



**అక్షరకలం, చండూరు**

ప్రభుత్వం సేకరించిన ధాన్యం తాలుకు చెల్లింపులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. మంగళవారం నాడు ఆయన మునుగోడు లో రైస్ మిల్లుల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..వడ్ల సేకరణ అనే యజ్ఞం లో పాలు పంచుకుని రైతన్న ల ఆశీర్వాద ప్రాప్తి కి నోచుకోవడం మహా భాగ్యం అని అభిప్రాయపడ్డారు. పక్షం రోజులకు పైగా..మిల్లుల కు దిగుమతి అయిన ధాన్యం కు సంబంధించి వివరాలను ఎప్పటికపుడు సమన్వయం చేసి, దాదాపు చెల్లిపు ల్లో జాప్యం ఉండకుండా చూడటం జరిగిందని రఘునందన్ వివరించారు. వడ్ల కొనుగోలు పూర్తయ్యి,సంక్రాంతి కి ముందే తమ ఖాతా లకు పైకం జమ కావడం పట్ల రైతులు కూడ హర్షం వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ చెప్పారు.

## గృహ జ్యోతి లబ్దిదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం

### లబ్దిదారులకు సంక్రాంతి శుభాకాంక్షల పత్రాలను అందించిన విద్యుత్ సిబ్బంది



**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాల్లో ఒకటైన "గృహ జ్యోతి పథకం "లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 52,82,498 కుటుంబాలు గృహ జ్యోతి పథకం వర్తిస్తుందని దీంతో 200 యూనిట్ లో వరకు ఉచితంగా అందిస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3,593 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరించి విద్యుత్ సంస్థలకు చెల్లించామని ఆయన తెలిపారు. విద్యుత్ కొరకు చెల్లించే మొత్తాన్ని పిల్లల చదువులు, ఆరోగ్యం కోసం ఖర్చు చేయాలని ఆయన సూచించారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఖాజీ మహాల్లా లో విద్యుత్ సిబ్బంది గృహ జ్యోతి లబ్దిదారులకు సంక్రాంతి శుభాకాంక్షల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అసిస్టెంట్ లైన్ మెన్ శ్రీనివాస్, గృహ జ్యోతి లబ్దిదారులు ఉదయగిరి విద్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణం

### అడిషనల్ ఎస్పీ రమేష్

### రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

### వేగ పరిమితులు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచిక బోర్డులను గమనిస్తూ వాహనాలు నడపాలి సూచన

**అక్షరకలం నల్గొండ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2026" కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ జి.రమేష్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో ఆర్టీసీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై మంగళవారం విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ప్రాణ నష్టం జరగడానికి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని తెలిపారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, సీట్బెల్ట్, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు అకాలంలో తమ ఆత్మీయులను



కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీ, ఆటో డ్రైవర్లు రోజూ వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలకు భద్రత కల్పించే బాధ్యతను మోస్తున్నారని, అందువల్ల వారు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లకు మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధం అని అన్నారు. వేగ పరిమితులు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచిక బోర్డులను గమనిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుటడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదు ప్రయాణికులను సురక్షితంగా ఎక్కించి దించాలని అన్నారు. వాహనాల సాంకేతిక పరిస్థితి (బ్రేకులు, లైట్లు మొదలైనవి) తరచూ తనిఖీ చేయాలి ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలి, బాధితులకు ప్రాథమిక సహాయం ఎలా అందించాలి అనే అంశాలపై కూడా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం లో భాగంగా ఈ నెల 24 వరకు రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా, రాబోయే రోజుల్లో కూడా గ్రామ స్థాయిలో పాఠశాలలు, కళాశాలలు, డ్రైవర్లు, సాధారణ ప్రజల కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.



### అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

సదస్సు ముగింపులో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా హాజరైన ఆర్టీసీ, ఆటో డ్రైవర్లు అందరూ రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని, ప్రయాణికుల ప్రాణ భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ప్రమాద రహిత ప్రయాణానికి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, టు టౌన్ ఎస్.ఐ సైదులు, ఆర్.టి.సి డిప్యూటీ రిజినల్ మేనేజర్ రాంరెడ్డి, డిఎం వెంకటరమణ, డిటి ఆర్బి రిటైర్ సీఐ అంజయ్య,ఆర్టీసీ అధికారులు, రవాణా శాఖ సిబ్బంది, అలాగే పెద్ద సంఖ్యలో ఆర్టీసీ, ఆటో డ్రైవర్లు హాజరయ్యారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మించుటకు భూములిచ్చిన రైతులందరికీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ధన్యవాదములు

**అక్షర కలం సూర్యాపేట**

హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ముగ్దం నగర్ లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు కు భూములు ఇచ్చిన రైతులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అర్హతలు మేరకు భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లులు అలాగే ఈ ప్రాంతానికి స్మశాన వాటిక మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టకి తీసుకొని వచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మించడం ద్వారా రైతులకు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఆధునాతన వ్యవసాయం కొరకు అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించవచ్చని అలాగే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని భూములు కోల్పోయిన వారందరికీ న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు కోరిన ఉద్యోగ అవకాశాలు యూనివర్సిటీ అధికారులతో మాట్లాడుతానని అలాగే ఇందిరమ్మ ఇల్లులు,స్మశాన వాటిక మంజూరు కొరకు తప్పకుండా నా వంతు ప్రయత్నం చేస్తానని సానుకూలంగా కలెక్టర్ స్పందించారు. అక్కడే ఉన్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్ లు ఇచ్చి బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు,డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,డి టి నాగేందర్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షర కలం సూర్యాపేట**

మంగళవారం ఆయన మట్టపల్లి లో గవర్నర్ రాక ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ కు ఆలయ పండితులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను,ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో



రోడ్లు, కాలువలు, నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగిం చాలని, రోడ్ల పై ఎక్కడైనా గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండడమే కాకుండా, అత్యవసర మందులు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ హెలి ప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్,బందోబస్తు చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు,విజయ్ కుమార్, ఈవో జ్యోతి, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు అందజేశారు.





# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట రహదారి భద్రతా చర్యలు -

## - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు, ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని, ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నేషనల్ హైవే--65లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్, సూచిక బోర్డులు, స్టడ్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథరిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమిషనర్, డీపీఓ సహకారంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలనుతొలగించాలనిసూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే--161పై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ వద్ద సూచిక బోర్డులు, స్టడ్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలనితెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రతిపాదిత ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్ వాహనాలకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అంబులెన్స్ డ్రైవర్లకు, ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ డ్రైవర్లకు అత్యవసర వైద్య సేవలు, సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డీఎం అండ్ హెచ్ఓ వసంత్ రావు, ఆర్డీవో రాజేందర్, జిల్లా రవాణా అధికారి అరుణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిమ్జ్, టీజీఐఐసి, ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రైతులకు మంజూరైన పరిహార అవార్డుల చెల్లింపుల వివరాలు, పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి ,రైతులకు ఇంకా చెల్లించాల్సిన చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# మంత్రోనిపల్లి క్రీకెట్ టోర్నమెంట్ ప్రారంభం :

- గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి: ఎం. నర్సింలు.



(అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,13)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని మంత్రోనిపల్లి గ్రామంలో మంగళవారం నుండి క్రికెట్ టోర్నమెంట్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కు ప్రైజ్ మనీ స్పాన్సర్ గా ఎం. నర్సింలు , ప్రైజ్ మనీ ఫస్టు, సెకండ్ ప్రైజ్ రెండు ప్రైజులు కలిసి మొత్తం రూపాయలు 20,000, సి. రాజు జెర్సీలు క్రీడాకారులకు అందించడం జరిగింది. మరొక టీం కి వై. రవి, జెర్సీలు అందివ్వడం జరిగింది .వార్డ్ నెంబర్ 7 ఆంజనేయులు, 1000 రూ ఇందులో స్పాన్సర్ గా పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు వెంకటస్వామి, ఆంజనేయులు, శ్రీ రాజు, వై .అంజయ్య, కృష్ణయ్య, రాజు, వై. ఆంజనేయులు, అనంతయ్య, నర్సింలు, వై. అంజనేయులు, కే. బాలరాజ్, తదితర నాయకులు, యువకులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ :



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జనవరి,13)

తెలంగాణ రాష్ట్ర పశు సంవర్తక,డైరీ, మత్స్య,యువజన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆయన స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై చర్చించారు.



# భూ భారతి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

యాదాద్రి భువనగిరి అక్షరకలం

భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం బీబీనగర్ లో గల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి, భూభారతి పెండింగ్, రిజిస్ట్రేషన్ దరఖాస్తు లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీబీనగర్ మండలంలోని ఒక్కో గ్రామం వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి, రిజిస్ట్రేషన్ దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. భూ సమస్యల పై భూ భారతి లో చేసుకున్న దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన



అర్జీలను, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూడదని అన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు అధికారులు సమన్వయంతో నిర్వహించాలి :

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జనవరి,13)

నారాయణపేట : అధికారులు సమన్వయంతో మున్సిపల్ ఎన్నికల పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటివరకు కొనసాగిన వివిధ రకాల పనులను మున్సిపల్ కమిషనర్ను అడిగి మున్సిపల్ ఎన్నికల పనులు తేలుసుకున్నారు. త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో నిర్వాహణ పనులు ఎలాంటి అవకతవకులు జరగకుండా పగడ్బందిగా నిర్వహించేందుకు మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్. ఎంపీడీవో రమేష్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు ముగ్గురు అధికారులు ఎన్నికల పనులను సమర్థవంతంగా సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులతో అన్నారు. బ్యాలెట్ పేపర్ తొ మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నందున బ్యాలెట్ బాక్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఇటీవల సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన పంచాయతీరాజ్ డిపార్ట్మెం ట్ ఎంపీడీవో దగ్గర పోలింగ్ బాక్సులు ఉన్నాయని వాటిని మున్సిపల్ కమిషనర్ సేకరించి పెట్టుకోవాలని. మక్తల్ లో ఉన్న 16 వార్డుల కు సంబంధించిన ఓటర్ లిస్ట్ ను మున్సిపాలిటీలో ఉన్న ఓటర్లు పోలింగ్ స్టేషన్ ల పరిస్థితి 38 పోలింగ్ స్టేషన్స్ 4 రూట్స్ ,వార్డ్స్ 16 ,మొత్తం ఓటర్స్ 23,345. పోలింగ్ అధికారులు అవసరం ఉంటుంది ఒక్క పోలింగ్ లో ఎంత మంది ఓటర్స్ ఉన్నారు. బ్యాలెట్ బాక్స్ ల అవసరం పై మున్సిపల్ కమిషనర్ ద్వారా తెలుసుకున్నారు. బ్యాలెట్ బాక్స్ ల భద్ర పరిచే విషయం లో జాగ్రత్తలు పాటించాలని జూనియర్ కళాశాల ప్రాంగణం లోనే ఓ ప్రత్యేక గది లో భద్రపరచడం జరుగుతుందని కమిషనర్ కలెక్టర్ గారికి తెలిపారు. కౌంటింగ్ కేంద్రం కూడా కళాశాలలో ఉంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పోలింగ్ సామాగ్రి ని కళాశాల మైదానం లోనే పోలింగ్ అధికారులకు పంపిణి చేయడం జరుగుతోందన్నారు. నోటిఫికేషన్ పేపర్లను పోటీ చేసే అభ్యర్థులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులతో కలెక్టర్ సిక్తాపట్నాయక్ చర్చించారు. ఈ సమావేశం లో మక్తల్ మున్సిపల్ కమిషనర్, మక్తల్ తహసీల్దార్, మక్తల్ ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు..

# కట్ట మైసమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, జనవరి,13)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని దేవాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువక మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ఆలయానికి పూర్వ వైభవం తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్నయ్య, వార్డు సభ్యులు, అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పసుపుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం :

గ్రామ సర్పంచ్ జె.నర్మదా రవి గౌడ్ :

- ఉప సర్పంచ్ బి . మహేష్ :

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జనవరి, 13)

మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పసుపుల గ్రామం క్రీడా ప్రాంగణం దగ్గర మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ జె. నర్మద రవి గౌడ్. ఉపసర్పంచ్ బి. మహేష్ వార్డ్ మెంబర్లు గ్రామ యువకులు పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ విషయమే ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, కలిసి మెలిసి ఆటలలో పాల్గొని అందరు సంతోషంగా ఉండాలని. అంతా మనమే అనుకుని బహుమతులు గెలుచుకోవాలని కోరడం



జరిగింది. గెలుపోటములను అందరూ సమానంగా తీసుకోవాలని ఎవరు గెలిచిన మన గ్రామ మే గెలిచినట్టు భావించాలని వారు గుర్తు చేశారు.

# (జె పి ఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం :

- గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ :



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,13)

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని జిన్నారం గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా 2026 (జె పి ఎల్ ) ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ , మరియు ఉపసర్పంచ్ రఘుపతి రెడ్డి, మొదటి బహుమతి దాత కారెడ్డి మహేశ్వర్ రెడ్డి , రెండవ బహుమతి దాత నంగి మహేశ్వర్ రెడ్డి , మరియు టోర్నమెంట్ ఆర్గనైజేషన్ టీమ్ మెంబర్స్ కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ విషయమే టోర్నమెంట్ ప్రైజ్ మనీ దాతలు మాట్లాడుతూ గెలుపోటములను సహజంగా తీసుకోవాలని ఎవరు గెలిచిన మన గ్రామమే గెలిచింది గా అన్నట్టుగా కలిసిమెలిసి ఆడుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి టీం కి జెర్సీలు స్పాన్సర్ చేసిన దాతలు అలాగే టోర్నమెంట్ కంప్లీట్ అయ్యేవరకు అన్నదాన కార్యక్రమా దాతలు, సీనియర్ ప్లేయర్స్ కందూరి రఘురాంరెడ్డి, రవి తెలుగు, కే రవి, ఈడిగి లడ్డు ఎఫ్ సి గోవా టీమ్ మెంబర్స్ తదితర యువకులు క్రీడాకారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిలాప్రతినిధి, జనవరి 13 అక్షర కలం

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో మంగళవారం ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 21 మంది లబ్ధిదారులకు 22 లక్షల 2 వేల 436 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రామారావు మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలను ఆదుకునే విధంగా అన్ని రకాలుగా ఆదుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం అన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు తహసీల్దార్ యాకన్న పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఆటో డీ బాలిక మృతి ఏడుగురికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు

## విచారం వ్యక్తం చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సంగారెడ్డి నుండి నారాయణ ఖేడ్ వెళ్తున్న టీ జి ఎస్ ఆర్ టి సి బస్సు వైకుంఠ పురం సమీపంలో బస్సు ప్లేక్సీలను తరలించే ఆటో ను వెనుకనుండి డీ కోన్న ఘటనలో జరిగిన ప్రమాదంలో బస్సు లో ప్రయాణిస్తున్న బాలిక పూజ మృతి చెందటం తో పాటు 7 గురు ప్రయాణికులు గాయపడిన ఘటన పై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నారాయణ ఖేడ్ మండలం రాయకల్ గ్రామానికి చెందిన పూజ.. బాసర లోని ×××ు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పూజ (17) ఈ ఘటన లో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించే సమయంలో చనిపోయిన సమాచారం తెలుసుకోని మంత్రి విచారం వ్యక్తం చేసారు. ఈ ఘటనలో గాయపడిన 7 గురు ప్రయాణికులకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా వైద్య శాఖాధికారి ని అదేశించారు. ఈ ఘటన లో నిషిత అనే ప్రయాణికురాలు చెయ్యి విరిగిపోయడం తో అమె కు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి లోని ప్రవేట్ అసుపత్రికి తరలించడం జరిగిందని మంత్రి కి వైద్య శాఖాధికారి వెల్లడించారు. స్వల్పంగా గాయపడిన ఇతర ప్రయాణికులకు చికిత్స అందించి అండగా నిలవాలని మంత్రి అదేశించారు.



# మనసున్న మహానేత పైడి శ్రీధర్ గుప్తా

## రాష్ట్ర నాయకులకు స్థానిక నేతలకు ప్రజలకు పరిచయంఅక్కరలేని సుపరిచితుడు పైడి శ్రీధర్ గుప్తా

**నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి 13.**

ప్రజాసేవలో మనసున్న మహా నేత పైడి శ్రీధర్ గుప్తా భవిష్యత్తు రాజకీయాల్లో బరిలో ఉంటా భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవలో ఉంటూ తన వంతు కృషి చేస్తానని అన్నారు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ట్రస్టు ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు వినాయక చవితి పండుగ సమయాల్లో పూజ కార్యక్రమాలు అన్న దాన కార్యక్రమం చేపడతామన్నారు



నర్సాపూర్ ప్రజలకు ఆపద్బాంధవుడు వివిధ గ్రామాల నుండి విద్య వైద్య సమస్యల పట్ల వచ్చినవారికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారు నర్సాపూర్ లో ప్రముఖ వ్యాపారవేత్తగా అందరికీ సుపరిచితుడే సమాజసేవలో పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవకే తన వంతు కృషి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు అదేవిధంగా ప్రజాసేవ చేస్తున్న పార్టీ బలపితానికి కట్టుబడి కార్యకర్తల పనిచేస్తామన్నారు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా అన్నివేళలా కృషి చేస్తామన్నారు అందులో భాగంగానే రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ వృద్ధాప్య పింఛన్లు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు కూత వేటకు దగ్గరగా ఉన్న రాజధాని అయిన ఇంకా అభివృద్ధికి నోచుకుని నర్సాపూర్ పట్టణం నర్సాపూర్ పట్టణం అధిక భాగం రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నందున అభివృద్ధికి పెద్ద ఆటంకంగా ఉందని చెప్పవచ్చు పరిశ్రమలు లేకపోవడం భారీ వ్యాపారలు స్థిరీకరణ అవకాశాలు లేకపోవడం గత ప్రభుత్వాలు కూడా నర్సాపూర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చిన దాఖలాలు కరువు మున్సిపాలిటీ. ఏర్పడ్డ తర్వాత అభివృద్ధికి రూపు రేఖలుగా మారుతుంది నేటితరం రాజకీయాలు రాజకీయ నాయకులు స్వార్ధ రాజకీయాలు కాదు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా రాజకీయాలు ప్రజా సంక్షేమానికి గ్రామాల అభివృద్ధికి సేవకు పాటుపడేలా పనిచేయాలన్న ప్రజానేత. రాష్ట్ర నాయకులకు స్థానిక నేతలకు నరసాపూర్ ప్రజలకు పరిచయం అక్కర్లేని సుపరిచితుడు శ్రీధర్ గుప్తా ఆధ్యాత్మిక సేవలో ఆయనది ప్రత్యేకముద్ర ప్రతి సంవత్సరం చండీయాగం ప్రత్యేక పూజలు వివిధ భక్త కార్యక్రమాలు చేపడతామన్నారు ఇటీవల నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

# ఘనంగా సర్పంచ్ రామ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**సంగారెడ్డి ప్రతినిధి అక్షర కలం**

చౌటకూర్ గ్రామ సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు, ఆత్మీయులు బంధుమిత్రుల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని సర్పంచ్ రామ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆత్మీయులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్, 2025-2026 ఎన్నిక:

**- మక్తల్ శ్రీ చైతన్య విద్యార్థి డి. రేవంత్ .**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జనవరి, 13)**



మక్తల్ శ్రీ చైతన్య పాఠశాల నుంచి ఆల్ ఇండియా లెవెల్లో జరిగే సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ కి రేవంత్ అనే విద్యార్థి సెలెక్ట్ అయ్యాడని తెలియజేయ డానికి ఎంతో గర్వంగా ఉందని , పాఠశాల యందు జరిపే ఒలింపియాడ్ పరీక్షల వల్ల ఇది సాధ్యమైందని , పాఠశాల లో ఉండే కర్కులం వల్ల ఈ విజయం సాధ్యమై ందని పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న ఏజీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విజయాలు ఒక్క శ్రీ చైతన్య కి సాధ్యమని ఇటువంటి ఫలితాలని అందించి తల్లితండ్రుల కలల ను సాధ్యం చేస్తుంది .అని తెలిజేస్తూ విద్యార్థి రేవంత్ ను ,పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ను ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు . ఈ విజయోత్సవ సభలో మక్తల్ శాఖ ప్రిన్సిపల్ రామకృష్ణ , అకాడమిక్ కోఆర్డినేటర్ రఘు బాబు , పాఠశాల డీన్ రఘు , ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి , మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ సమాఖ్య భవనం కోసం తీర్మానం :

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,13)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సమావేశం ఏర్పాటు చేసుకోవడం కోసం 10 లక్షల "



ఎంజిఎన్ఆర్ఇజిఎసు నిధులతో యంనోనిపల్లి గ్రామంలో మహిళ సమాఖ్య భవనం కోసం గ్రామ సభలో తీర్మానం చేసి మండల సమాఖ్య అధికారి ఎపిఎం వెంకట చారి , అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బోయ నాగేష్, ఉపసర్పంచ్ సిద్ధప్ప,వార్డు మెంబర్ నర్సింహులు, విఓఎ సచిన్, సిసి సుల్తాన, సుగుణ,అకౌంటెంట్ రాజు, గ్రామ పెద్దలు యువకులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పేదలందరికీ సంక్షేమ పథకాలు**

**కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం**

**పెద్దపల్లి పట్టణంలో ఘనంగా అభివృద్ధి కార్యక్రమాలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 13 అక్షర కలం**



పెద్దపల్లి పట్టణంలోని మంగళవారం రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు 400 ఎస్ఎఫ్టి కి తగ్గకుండా 600 ఎస్ఎఫ్టి కి పెరగకుండా చూసుకోవాలని సూచించారు. గత పాలకులు పేదలకు డబల్ బెడ్ రూంలు ఇస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయకుండా పబ్బం గడిపారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పెద్దపల్లి నియోజకవర్గంలో చూసుకున్నట్లయితే అవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రంగంపల్లి ప్రజలు, పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యంతో కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచుతుంది....

**- కళ్లకు కట్టినట్లుగా బాధను వివరించిన తల్లిదండ్రులు.....**

**- ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలి....**

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు...**




**కొల్చారం,జనవరి13(అక్షరకలం):-**



దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ గారి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా "ఎరైవ్ అలీవ్ " (అరైవ్ అలైవ్) అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఘనంగా ప్రారంభమైంది. జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతశీశెట్టిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. "ఎరైవ్ అలీవ్ " కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుతమైన వాహన వినియోగంపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నినాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అదే గ్రామానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగాతెలియజేసింది.చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ , మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఏఎంవీఐ శ్రీనివాస రావు, కొల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్, గ్రామ సర్పంచ్ దయాకర్ గౌడ్, ఉపసర్పంచ్ గుండు నాని, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, చిన్న ఘనపూర్ గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, కోనాపూర్ సంతోష్ రావు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ జె. వి.ఆర్ రెక్స్ బహుమతులు అందజేత

**మందమర్రి/ చెన్నూరు జనవరి 13 అక్షర కలం ప్రతినిధి:-**



పట్టణంలోని కార్మెల్ అకాడమీలో రెండు రోజులుగా జరుగుతున్న వార్షిక క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా మంగళవారం పోటీలలో గెలుపొందిన విజేతలకు కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ జె. వి. ఆర్ రెక్స్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోపాటు విద్యార్థులలోనీ నైపుణ్యం మేధస్సు పట్టుదల యూనిటీ క్రమశిక్షణ వెలుగు తీసేందుకు క్రీడలు ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విలువలను వివరించేలా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జూజు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు.ప్రజలందరూ నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో సురక్షితంగా ప్రయాణించాలని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, అనుమానాస్పద విషయాలను వెంటనే డయల్ 100కి తెలియజేయాలని కోరారు, అదేవిదంగా చైనీస్ మాంజా వాడొద్దని సూచించారు.

# టీబీఎస్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడిగా బిలావత్ సమ్మయ్య ఎన్నిక

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 13:**



తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం కార్మిక విభాగం అధ్యక్షుడిగా జైపూర్, ఎన్టీపీసీ లలో పనిచేస్తున్న బిలావత్ సమ్మయ్య మంగళవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగం మోతె నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజలింగం మోతె మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నూతన అధ్యక్షుడికి సూచించారు. కార్మికుల ఐక్యతతోనే సంఘం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు గుడిసెల రాజారాం, నేరెళ్ల శంకర్, సిర్ర దివాకర్ పాల్గొన్నారు.

# అధికారులు ఉత్తమ సేవలు అందించి రాష్ట్రంలో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్న కలెక్టర్

**నూతన క్యాలెండర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి13**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిచే టేబుల్ క్యాలెండర్ మరియు వాల్ క్యాలెండర్ , ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారితో ఆవిష్కరించడం జరిగినది . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధికారులకు వారి కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా అభివృద్ధిలో అధికారుల భాగస్వామ్యం చాలా అవసరమని ఉత్తమ సేవలతో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విట్టల్ ప్రెసిడెంట్ నాగభూషణం సెక్రటరీ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ ఎల్లయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ వేణు వైస్ ప్రెసిడెంట్ మహేష్ సౌజన్య మధులత గంగాధర్



యాదగిరి నాగరాజు జెంట్ సెక్రెటరీ బాల నరసయ్య శిరీష స్వరూ రాథోడ్ సాయిలు సుదర్శన్ ఆర్గనైజర్ సెక్రెటరీ యాదగిరి రాజశేఖర్ రామచంద్ర రాజు బాల రెడ్డి సుధాకర్ నరేందర్ మహేష్ మహేష్ కిష్టయ్య లింగేశ్వర్ హరి ప్రసాద్ వారితోపాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్ శ్రీనివాసరావు జగదీశ్వర్ అనిల్ కుమార్ మరియు వివిధ శాఖలకు చెందిన హెచ్ డి అందరూ పాల్గొని ఈ క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంత చేయడం జరిగినది

# రైతులు పిచికారి చేసే క్రమంలో ఆరోగ్య సంరక్షణకు కిట్లు అందజేయడం హర్షణీయం

వ్యవసాయ శాఖ పనితీరు అభినందించిన జిల్లా కలెక్టర్




నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి13

రైతులు పురుగు మందులు పిచికారి చేసే క్రమంలో వారి ఆరోగ్య పరిరక్షణకై సంరక్షణ కిట్లు అందజేయడం జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు హర్షణీయం కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అధికారులు పూల బొకేలుకు బదులు రైతులు పురుగుమందులు పిచికారి చేసే క్రమంలో ఆరోగ్యం రక్షణకై సంరక్షణ కిట్లు అందజేసినట్లయితే రైతులకు మేలు చేసిన వారు అవుతారని కలెక్టర్ పిలుపుమేరకు జిల్లా వ్యవసాయ శాఖ వినూత్న ఆలోచనతో ముందుకు సాగుతూ జిల్లా కలెక్టర్కు సంరక్షణ కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అనునిత్యం పురుగులు నుండి తెగుళ్ల నుండి కలుపు మొక్కల బారిన పడకుండా తమ పంటలను కాపాడుకోవడానికి పురుగుమందులను తెగుళ్ల మందులను కలుపు మందులను వాడే క్రమంలో అత్యంత విషపూరితమైన ఈ రసాయనాలు రైతుల శరీర భాగాలపై పడ్డప్పుడు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది వీటి నుండి రక్షించడానికి సంరక్షణ కిట్లు ప్రత్యేకంగా రూపొందించడం జరిగింది దీనిలో చేతికి తొడిగే తొడుగులు, కళ్ళద్దాలు, శరీర భాగాలపై పడకుండా షర్టు మరియు ప్యాంటు రెగ్జిన్తో తయారు చేయబడింది ఇవి వేసుకోవడం ద్వారా పురుగు మందుల యొక్క ప్రభావం నేరుగా శరీర భాగాలపై పడే అవకాశాలు తక్కువ, నిరంతరం రైతు సేవలో ఉండేటువంటి వ్యవసాయ శాఖ రైతు యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఉద్దేశంతో గౌరవ జిల్లా కలెక్టర్ గారికి ఈ సంరక్షణ కిట్లను అందజేయడం జరిగిందిఅంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారులు మండల వ్యవసాయ అధికారులతో కలిసి అగ్రికల్చర్ డైరీలను ఆవిష్కరించారు.

# నాలుగోసారి వాత తప్పదు!

– ఒళ్లంతా విషం నింపుకొని బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూస్తున్నారు

– అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి పొంగులేటి

– అశ్వారావుపేటలో కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో బీ ఆర్ ఎస్ పార్టీ పై ధ్వజం




అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి జిల్లా బ్యూరో:

అశ్వారావుపేట : అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సొల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## జాతీయ, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు జాజుల, మడత లను ఘనంగా సన్మానించిన ఇల్లందు ఏక్తా బీసీ కుల సంఘ నాయకులు.

అక్షర కలం / ఇల్లెందు.

జాతీయ బిసి సంక్షేమ సంఘం బిసిల ఆత్మీయ సమ్మేళనం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తోపాటు ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా మంగళవారం కొత్తగూడెం పట్టణానికి ఇల్లందు మీదుగా వెళుతున్నటువంటి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ లను మర్యాద పూర్వకంగా ఇల్లందు బీసీ కులాల నాయకులు, బీసీ ఏక్తా హౌజ్ బహుజన కులాల కార్యకర్తలు ఆహ్వానించి వారిని ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం తేనీటిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో ఇల్లందు మండల బిసి కుల నాయకులు, ఏక్తా హౌస్ బిసి బహుజన కులాల కార్యకర్త పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలి...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార ,చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటీ ఆకాంక్ష తీర్చాం

సంవత్సర కాలంలో గోదావరి జలాలతో చెరువులను నింపేందుకు చర్యలు

రఘునాథపాలెం మండలం వి.వెంకటాయ పాలెం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

అక్షర కలం/ ఖమ్మం/రఘునాథపాలెం:





జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నామని, మూడు సంవత్సరాలలో ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం మంచు కొండలో ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద పూలతో కృష్ణ నీటికి మంత్రి ఘన స్వాగతం పలికి నిర్వహించిన బహిరంగ సభలో రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజు మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా ఏడాది నాటికి సాగు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ ల సహకారంతో ఈ పనులను సకాలంలో పూర్తి చేశామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో అధికంగా గిరిజనులు, చిన్న, సన్న కారు రైతులు అధికంగా ఉంటారని, వీరికి కృష్ణ నీరు అందించేందుకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటీ ఆకాంక్ష తీర్చామని అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు 300 వరకు లిఫ్టు ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఎన్ఎస్పీ మీద మంచుకొండ ఎత్తిపోతల పథకం చివరి లిఫ్ట్ అని, సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకుంటే గోదావరి జలాలు పుష్కలంగా మనకు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ లో ఉన్న నీటితో రైతులు పంటలు పండించేందుకు తాత్కాలికంగా ఈ లిఫ్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుంటే ఎటువంటి లిఫ్ట్ లేకుండా గ్రావీటీ ద్వారా చెరువులు నింపుతామని అన్నారు. రఘునాథపాలెం మండలానికి కృష్ణా జలాలు, బుగ్గవాగు జలాలు, వర్షాధారంతో నీళ్ళొచ్చిన, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీళ్ళు వస్తాయని తెలిపారు. ప్రజలు తమ పిల్లలను బాగా చదివించేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యాసంస్థలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల ఇక్కడే ఏర్పాటు అవుతున్నాయని అన్నారు.రాజమండ్రి, నాగపూర్, అమరావతి, హైదరాబాద్, ఎక్కడికి వెళ్ళాలన్నా రఘునాథపాలెం మండలం చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారుల ద్వారా మాత్రమే వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఖమ్మం జిల్లాను ఉమ్మడి రాష్ట్రం పరిధిలో నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు.రఘునాథపాలెం మండల కేంద్రం, పోలిస్ స్టేషన్, ఇతర సౌకర్యాలు కల్పించామని, ప్రతిపక్షంలో ఉన్న రోజుల్లో కూడా అప్పటి పాలకులపై ఒత్తిడి పెంచి ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం, త్రాగు నీటి సరఫరా సౌకర్యం కల్పించామని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన గోదాములు, ఇతర మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు, విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్య లేదని మంత్రి తెలిపారు. గత పాలకులు చేసిన నష్టాలను భరిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా అనేక ఆర్థిక ఆటంకాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విదేశాలకు నేడు చెల్లిస్తున్న లక్ష కోట్లు మన రైతులకు దక్కాలని మంత్రి అన్నారు. ప్రస్తుతం కృష్ణ నీటితో నింపిన చెరువులను వచ్చే సంవత్సరం నాటికి సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి గోదావరి జలాలతో నింపడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. లిఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒక సంవత్సరం వ్యవధిలో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమని అన్నారు. అధికారులు స్థానిక రైతులు సమన్వయంతో పనిచేయడం వల్ల పనులు వేగవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు. సాగు నీరు రావడంతో ఇక్కడి రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగునీరు అందించేందుకు మంత్రివర్యులు అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.మంచుకొండ ఎత్తిపోతల పథకం స్ఫూర్తిగా తీసుకొని గ్రామాలలో ప్రజాప్రతినిధులు పని చేయాలని, అధికారులు సంపూర్ణ సహకారం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అందిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో రైతులకు ఉన్న సాగునీటి కష్టాలను గుర్తించిన మంత్రి వర్యులు 33 చెరువులను నింపుతూ 2400 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించేలా 66 కోట్ల వ్యయంతో మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. నేషనల్ ఎడిబుల్ ఆయిల్ మిషన్ కార్యక్రమం క్రింద ఆయిల్ పామ్ సాగును మంత్రివర్యులు స్వయంగా ప్రోత్సహిస్తున్నారని, రైతులకు సాగునీటి కష్టాలు తొలగినందున వారు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ పేరుతో విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన దానిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన తెదేపా నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ బృందం.

అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు పట్టణంలోని మాంటిసోరి స్కూల్ యాజమాన్యం వార్షికోత్సవ కార్యక్రమం పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిందని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, తెలుగునాడు విద్యార్థి సమైక్య నాయకులు సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, దాసరి గోపాల కృష్ణ మంగళవారం విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు



చేశారు. ఈ సందర్భంగా తెదే పా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 2న నిర్వహించిన వార్షికోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఒక్కో విద్యార్థి నుంచి వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వసూలు చేసి సుమారు రూ.20 లక్షల 30 లక్షల వరకు సమీకరించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పాల్గొనాలంటే తప్పనిసరిగా డబ్బులు చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసి, కాస్ట్యూమ్స్, డాన్స్ కొరియోగ్రఫీ, ఇతర ఖర్చుల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు చేశారని, అలాగే ఇచ్చిన కాస్ట్యూమ్స్ కూడా వెనక్కి తీసుకున్నారని పేర్కొన్నారు. మానసికంగా వేధించిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన వార్షికోత్సవ కార్యక్రమం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిర్వహించి పిల్లలకు తల్లిదండ్రులకు చలిలో ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా మొక్కుబడిగా లడ్డు మిక్చర్ పొట్లాలు పంచడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ చర్యలు ప్రభుత్వ విద్యా నిబంధనలకు విరుద్ధమని, ఇదే పాఠశాల గతంలోనూ ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ ఘటనపై తక్షణ విచారణ చేపట్టి సంబంధిత పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ వసూళు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పాఠశాల గుర్తింపును కూడా పరిశీలించాలని కోరుతూ టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

# అధ్యక్షులుగా పాయల.మోహనరావు పడిగల. వెంకట్,

అక్షర కలం/భద్రాచలం



చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు పడిగల. వెంకట్, హాజరయ్యారు ఈ సందర్భంగా పడిగల. వెంకట్,మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ ప్రజలకు రాజ్యాధికారం తీసుకురావాలని చిత్తశుద్ధిగా పార్టీ పెట్టినప్పటి నుంచి పని చేస్తున్నది బిఎస్పీ పార్టీ అని అన్నారు సమాజంలో ఎవరు ఎంతో వారికంత వాటా ఇవ్వాలని గొప్ప నినాదంతో ముందుకెళ్తున్న పార్టీ బిఎస్పి అని అన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ ప్రజలు బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని బిఎస్పీ అభివృద్ధి కోసం తోడ్పడాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా చర్ల మండల పార్టీ అధ్యక్షులుగా పాయల. మోహన్ రావు,ని నియమించడం జరిగిందని పాయల. మోహన్ రావు,నియామకం ఈ ప్రాంతంలో బహుజనుల ఐక్యత కోసం సర్వసమానత్వం కోసం బహుజన రాజ్యాధికార సాధన కోసం ఎంతో దోహదపడుతుందని అన్నారు బహుజన సమాజ్ పార్టీలోకి పాయల. మోహన్ రావు, రావడం బహుజన చైతన్యానికి నిదర్శమని ఆయన రాక పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని కలిగించిందని ఇది ఎంతో శుభ పరిణామం అని అన్నారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మరియు చర్ల మండల ఇన్చార్జి సామల. ప్రవీణ్ , బి ఎస్ పి పార్టీ సీనియర్ నాయకులు కొండా. చరణ్ , బి ఎస్ పి పార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్. జహీరుద్దీన్ భాష, బీఎస్పీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోయం. శ్రీమూర్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

అక్షర కలం, సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి, జనవరి 13 : సిద్దిపేట అర్బన్ మండలం వెల్గటూరు గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు పెయ్యల తార నర్సింహులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివిక్ వెంకటస్వామి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను మంత్రి శాలువతో సన్మానించారు, ఇంట్లో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి లబ్ధిదారునికి స్వీట్ తినిపించారు. నిరుపేద ప్రజలు సౌకర్యవంతమైన సొంత ఇంటిలో నివసించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు డబ్బులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కార్యదర్శికంగా అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతుందని తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పలువురు మంత్రికి నివేదించగా తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



# ఐ టి డి ఏ. పిఓ. బి. రాహుల్ ని అభినందించిన రాబిన్ జెపరి

అక్షర కలం/భద్రాచలం



గిరిజనుల జీవనశైలి, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు పర్యాటకులకు ప్రతిబింబించేలా మరియు ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆస్ట్రేలియా దేశస్థురాలు రాబిన్ జెపరి అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆస్ట్రేలియాలో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్న హైదరాబాద్ వాస్తవ్యులు సంక్రాంతి సెలవులకు హైదరాబాదులోని తన కుటుంబ సభ్యులను చూడడానికి వచ్చిన సందర్భంలో ఆస్ట్రేలియాకు చెందిన రాబిన్ జేపరి అనే మహిళ వారితో వచ్చి ఈ రాష్ట్రంలోని కొన్ని దర్శనీయ స్థలాలను తిలకించి, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నామని, సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి హైదరాబాదులో ఉన్న బంధువుల ఇంటికి రావడం జరిగిందని, హైదరాబాదులోని కొన్ని పర్యాటక ప్రాంతాలు సందర్శించి, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి రావడంతో ఇక్కడ దర్శనీయ స్థలాలు ఏమున్నాయని వాకబ్ చేయగా ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజనులకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఉందని తెలపడంతో రావడం జరిగిందని, మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు మరియు సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయి అని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. అలాగే గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు చాలా రుచికరంగా ఉన్నాయని అన్నారు. ఆస్ట్రేలియా దేశస్థురాలు రాబిన్ జిపరి మాట్లాడుతూ ఈ మ్యూజియం ప్రదర్శనలు గిరిజన ప్రజల జీవితాల గురించి అద్భుతమైన అంతర్దృష్టిని అందిస్తాయని, మ్యూజియం చక్కగా ఏర్పాటు చేయబడిందని, నాకు ఈ గొప్ప అనుభవాన్ని పొందడంలో సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమెఅన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండ్లూరి సాహిత్య సమాలోచన జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ అభినందించిన మంత్రి తుమ్మల



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:


ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వారు నిర్వహించే "ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం – సమాలోచన జాతీయ సదస్సు" పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 21 , 22 తేదీలలో రాణి రుద్రమదేవి ఆడిటోరియం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జరగబోయే ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుధాకర్ జాతీయ సదస్సు జరగటం చాలా ఆనందించదగినది. సుధాకర్ సాహిత్యం సమాజంలో విస్తృతంగా ప్రచారాన్ని కల్పించవలసినటువంటి అవసరం ఉంది. ఆయన సాహిత్యాన్ని ప్రజలకు, విద్యార్థులకు పరిచయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపల్ని, తెలుగు విభాగం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రెడ్డి, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు కాంతారావ, సదస్సు కన్వీనర్ ఆచార్య చేకూరి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కో- కన్వీనర్ పేరెల్లి శ్రీను, సహచర అధ్యాపకులు, పాల్గొన్నారు.

## మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 13:

రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో పట్టుబడినట్లయితే లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. జనవరి 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు 10 వేల రూపాయలు, అర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 13:



ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యుద్దీపాలు, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పోషక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేసేందుకు పంట సాగుకు అవసరమైన వ్యవసాయ అధునాతన పరికరాలను అర్హులైన రైతులకు అందించి పంట దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం ఎస్ఎంఎఎం 2025–26 లో భాగంగా అర్హులైన రైతులకు యాంత్రీకరణ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతులు అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లబ్ది పొందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుస్తుంపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు రుస్తుంపేట ముద్దుబిడ్డ కృష్ణ ముదిరాజ్

పేదోడి సొంతింటి కలను సహకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

మొదటి విడతలో 15 ఇళ్లను రెండో విడతలో మరికొన్ని ఇళ్లను తీసుకురావడం జరుగుతుందన్నారు

ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు

గ్రామంలోయువ నాయకునిగా ప్రజాసేవ చేస్తూనే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు

జిల్లాలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా

ఇందిరమ్మ ఇళ్లతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక గుర్తింపు

కాంగ్రెస్ పార్టీలో యువ నాయకునిగా సేవలందిస్తూ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటానన్నారు

నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి13






రుస్తుంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు రుస్తుంపేట ముద్దుబిడ్డ కృష్ణ ముదిరాజ్ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది పేదోడి సొంతి కలను సహకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది కాంగ్రెస్ పార్టీ పేదల పాలిట వారం అన్నారు రుస్తుంపేట గ్రామంలో మొదటి విడదల 15 ఇళ్లను విజయవంతంగా పూర్తి చేసుకొని రెండో విడతలో మరికొన్ని ఇళ్లను తీసుకురావడం జరుగుతుందన్నారు యువ నాయకుడు కృష్ణ అన్నారు ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ప్రజా సేవాసక్తితో గ్రామంలో యువ నాయకునిగా ప్రజా సేవ చేస్తూనే పార్టీ బలోపేతానికి నా వంతు కృషి ఎల్లవేళలా చేస్తానని చెప్పారు రుస్తుంపేట గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందేల ప్రణాళికతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు ఇందిరమ్మ ఇళ్లతో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక గుర్తింపును ప్రజల మన్ననలను పొందిన ఏకైక పార్టీ అని అభివర్ణించారు కాంగ్రెస్ పార్టీలో యువ నాయకునిగా సేవలందిస్తూ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటానన్నారు ప్రజా సేవకుని ప్రజాక్షేత్రంలో అందుబాటులో ఉంటానని ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోవయ్య గుండం దుర్గాబాయి గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

భోగి పండుగ విశిష్టతను చాటిన రంగవల్లులు

విజేతలకు బహుమతులు అందించిన వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొమ్మల అన్నపూర్ణ యాదగిరి

అక్షర కలం సిద్దిపేట జనవరి13:



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని 37వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మల అన్నపూర్ణ యాదగిరి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వార్డులోని మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సిద్దిపేట పట్టణం లోని 37 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బొమ్మల అన్నపూర్ణ యాదగిరి ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగవల్లుల పోటీల్లో దాదాపు 100 పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు రైస్ కుక్కర్, మిక్సీ, వాటర్ బాటిల్స్ తో పాటు పలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ ఎండి కలిముద్దీన్ ,ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మెరుగు రాజు , పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బొమ్మల ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు బొమ్మల చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పుట్ల ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుర్క సందీప్, దువ్వల వంశీ, బొమ్మల సందీప్, చరణ్, సాయి, భువన్,బండి వెంకట్, మహిళలు యువకులు పాల్గొన్నారు.



## బస్తీ-బాట కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్,దిండిగాల రాజేందర్.

రెండు సంవత్సరాల కాలంలో ఇల్లందులో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం.

అక్షర కలం / ఇల్లందు.

బస్తీ-బాటకార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇ నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్లు ముఖ్యనాయకులు కలిసి ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 11,16, 20,24 వార్డులలోని పెద్దలు ముఖ్యులు, మహిళలు, యువతి యువకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ఇల్లందు మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని





వివరించారు. ఈ సందర్భంగా మాజీ హరిప్రియ నాయక్, దిండిగాల రాజేందర్ లు మాట్లాడుతూ జీవో నెంబర్ 76 ద్వారా ఎవరికి వారు స్వతహాగా నిర్మించుకున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 76 ప్రస్తావన ఎందుకు మరిచిందని వారు ప్రశ్నించారు. గతంలో ఇల్లందుకు ఎమ్మెల్యేగా పనిచేసిన వారు ఇల్లందు మున్సిపాలిటీకి చేసిన అభివృద్ధి ఏమిటి అని అసెంబ్లీలో ఏనాడైనా ప్రశ్నించి నియోజకవర్గానికి కావాల్సిన నిధుల గురించి గళం ఎత్తారా అని మండిపడ్డారు. నేడు ఇల్లందు బస్టాండ్ నుండి ప్రారంభమవుతున్న ప్రతి కొత్త రవాణా బస్సు సర్వీస్సు జెండాలు ఊపి ప్రారంభోత్సవాలు చేస్తున్నారు కానీ బస్సు డిపోని సాధించింది ఎవరు బస్సు డిపోని మంజూరు చేసింది ఎవరు అనేది ప్రజలందరు గమనించాలని సూచించారు. మహిళలకు ఇస్తాను అన్న 2500 ఎక్కడ..!?? వృద్ధులకు వితంతువులకు అందిస్తాను అన్న 4000 ఎక్కడ..??, కళ్యాణ లక్ష్మి ద్వారా అందిస్తాను అన్న తులం బంగారం ఎక్కడ?కెసిఆర్ ఇంట్లో ఒక్కరికే పెన్షన్ ఇస్తున్నారు అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తాము అన్న ఆసరా పెన్షన్ ఎక్కడ అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు ఎక్కడ,6 గ్యారంటీలు ఎక్కడ అనేది ప్రజలందరూ చర్చ పెట్టుకుని ఆలోచించి త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ఈ ఐదు సంవత్సరాలు వార్డులలో మీకు అందుబాటులో ఉన్న అభ్యర్థులు ఎవరు అనేది ఆలోచించి ఒక చర్చ అనేది పెట్టి ఆశీర్వదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి జబ్బార్ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్, పట్టణ సీనియర్ నాయకులు ఎ11 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జె కేశీను,24 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ తార,16 వార్డ్ అధ్యక్షుడు గిన్నారపు రాజేష్, 20 వ వార్డ్ అధ్యక్షుడు కాసాని హరిప్రసాద్ యాదవ్, భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొనడం జరిగింది.

## చైతన్య యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

అక్షర కలం సిద్దిపేట జనవరి 13:

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామం చైతన్య యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా సభ్యులందరి ఆలోచనల మేరకు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు రంగధాం భాను ఉపాధ్యక్షులు గంధమాల సురేష్ కార్యదర్శి చెప్యాల అమరేష్,కోశాధికారిఆరుట్ల మహేష్,సహాయ కార్యదర్శి చెప్యాల పర్శ రాములు, ప్రచార కార్యదర్శి గంధమాల కృష్ణ,సలహాదారులు రంగధాం పర్శ రాములు, జిడికంటి రాజుని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు రంగధాం భాను మాట్లాడుతూ నా పైన నమ్మకంతో రెండవసారి అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికి మీ అందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ఆరుట్ల బాల్ రాజు, రంగధాం శంకరయ్య, రంగధాం బాలకృష్ణ, గజ్జె భూపాల్,ఆరుట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం APTELRNI No. 2009/27246

# పదవ తరగతి లో ఉత్తమ ఫలితాల కోసమే "జట్టు"..జిల్లా కలెక్టర్ హనుమంతు రావు





యాదాద్రి భువనగిరి అక్షర కలం

పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని మరింత మెరుగుపరచమే లక్ష్యంగా విద్యార్థులను జట్టు గా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పదవ తరగతి విద్యార్థులను జట్టు గా ఏర్పాటు చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ప్రతి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామంలోని విద్యావంతులైన యువత, స్వచంధంగా జట్టు గా ఏర్పడి ఇప్పటినుండి వార్షిక పరీక్షలు వచ్చే వరకు వారికి చదువులో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేస్తూ పదో తరగతి పాస్ అయ్యే వరకు బాధ్యత తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు సబ్జెక్టులలో వెనకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దిశా నిర్దేశం చేయాలన్నారు. నిరంతరం సంప్రదింపులు జరుపుతూ చదువులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు చదువుకోవడానికి మంచి వాతావరణ పరిస్థితులు కల్పించాలన్నారు. టీవీ , సెల్ ఫోన్, తదితర వస్తువులు చూడటం బంద్ చేసి చదువు పై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆట,పాటలు పక్కన పెట్టి రోజు ఉదయం 4 గంటలకు లేచి శ్రద్ధగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.పదవ తరగతి మీ జీవితంలో చాలా ముఖ్యమైన మలుపు అని సూచించారు. పదవ తరగతి పాస్ అయితే పై చదువులకు సులభంగా వెళ్లొచ్చన్నారు. జీవితంలో మంచిగా స్థిర పడాలంటే పదవ తరగతి పాస్ అయ్యి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. తదనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 22,23,24న నిర్వహించే హజ్రత్ జాన్ పాక్ షహీద్ దర్గా ఉర్సు కు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షర కలం సూర్యాపేట



పాలకీడు మండలం జానపాడు లో జరిగే ఉర్సు ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో మంగళవారం జానపాడు లోని జే పి ఎస్ పంక్షన్ హాల్ లో కలెక్టర్ సమీక్షించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ శూన్యపహాడ్ నుండి జానపాడు దర్గా వరకు రోడ్డు గుంటలతో ఉందని ఉత్సవాల్లోపు మరమ్మత్తులు చేపట్టాలని,గొల్లభామ గుట్ట వద్ద లైటింగ్ అలాగే దర్గా పరిసర ప్రాంతాలలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులను కలెక్టర్ వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఉర్సు కు లక్షలలో భక్తులు వస్తారు కాబట్టి తగ్గిన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు కనబడే విధంగా ధరల పట్టికను అన్నిచోట్ల ప్రదర్శించాలని వక్స్ బోర్డ్ అధికారులను ఆదేశించారు.జానపాడు దర్గా పరిసర ప్రాంతాలలో రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తొలగించాలని, రోడ్లు ఎక్కడైనా గుంటలు ఏర్పడితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీరు వసతి ఏర్పాటు చేయాలని,అగ్నిమాపక అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని విద్యుత్తులో అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ముఖ్యమైన ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ వారు భక్తులకి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వాహనాలను పార్కింగ్ చేపించాలని,ట్రాఫిక్ ను, భక్తులను నియంత్రించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరైనారు.

## జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం లో భాగంగా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ సెక్రెటరీ ఎన్. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయిన వెల్లడించారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న నల్గొండ జిల్లాకు చెందిన జర్నలిస్టులు వారి పేర్లను ఈ నెల 20 లోగా నల్గొండ జిల్లా పౌర సంబంధాల అధికారి వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు పేరు నమోదుకు నల్గొండ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ తీరుపై కూసుకుంట్ల ఫైర్

మంత్రి పదవిపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు...

మాయమాటలతోనే కాలం గడుపుతున్నారు

కెసిఆర్ తోనే తెలంగాణకు సాగునీరు

అక్షరకలం, చండూరు



మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా మాయమాటలతో సబ్బండ వర్గాల ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లా లో ఇద్దరు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఇంజనీర్లు తయారు చేసిన డీపీఆర్ ఆమోదిస్తే తెలంగాణలోని మునుగోడు ప్రాంతంలోని శివన్నగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టు, నక్కలగండి కి నీళ్లు రావడంతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అయ్యేదన్నారు. కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం సమగ్ర విషయాలతో సుప్రీంకోర్టుకు వెళ్లకుండా అవగాహన లోపంతో తప్పుడు సమాచారం ఇస్తే సుప్రీంకోర్టు తిరస్కరించిందన్నారు. తెలంగాణలో నీటి సమస్య తీరాలంటే రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందని.. అది కెసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పునరాలోచిస్తున్నారని అందుకే మొన్నటి సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కటారన్నారు. నేడు ప్రభుత్వ సలహాదారులుగా చంద్రబాబు మనుషులు ఉన్నారని దీంతో రాష్ట్రంలో నేడు జలదోపిడి జరుగుతుందన్నారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సాగునీటి పై రోడ్లపై ఎలాంటి అవగాహన లేదన్నారు. ఆయనకు మంత్రి పదవీ పై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదన్నారు. మంత్రి పదవి వచ్చేది తెలియదు. కానీ..నిత్యం మంత్రి పదవి స్మరణతో నియోజకవర్గం ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల నారాయణరావు, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్అప్ న్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బొమ్మరబోయిన వెంకన్న, మధుసూదన్ రావు, అనిల్ రావు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన క్రికెట్ సంబరాలు...

విజేతగా నిలిచిన పి.వి.ఆర్ జట్టు....

వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా సంబరాలు...

విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ....

క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్నిఐకమత్యాన్నికి నిదర్శనం...

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి..




అక్షర కలం నాగార్జునసాగర్



నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించు కొని,నాగార్జునసాగర్ వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ క్రీడా పోటీలు అత్యంత హోరాహోరీగా కొనసాగింది,ఈ క్రీడా వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరయ్యారు,ఈ క్రీడ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పి.వి.ఆర్ జట్టు ప్రథమ విజేతగా నిలిచింది,ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది, మొదటి విజేత రెండవ విజేత జట్టుకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు,పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్,బత్తుల వెంకటేశ్వర్లు ల తో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు, మొదటి విజేత పి.వి.ఆర్ జట్టుకు ?1,00,000 నగదు బహుమతి చెక్కు,మెరిసే ట్రోఫీని అందజేశారు,రెండవ విజేత గ నిలిచిన ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టుకు ?50,000 నగదు బహుమతి చెక్కు మరియు ట్రోఫీని అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని,ఐకమత్యాన్ని పెంచుతాయని, పేర్కొన్నారు,ఎంపీ రఘువీర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఇలాంటిక్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు,ఈ టోర్నమెంట్ కు పలువురు ప్రముఖులు దాతలుగా నిలిచారు,మొదటి బహుమతి 1,00,000 పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు,రెండవ బహుమతి 50,000 పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్,టోర్నమెంట్ నిర్వహణ కోసం బత్తుల వెంకటేశ్వర్లు 50,000, దాతలుగా అందించారు,ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ గ గోపాల్,ఈర్ల శేజర్ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత ప్రసాద్,స్థానిక నాయకులు బత్తుల సతీష్ఓబీసీ నాయకులు జంగన్న,నందికొండ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, రంగారెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు ముజీబ్,నాయకులు వడ్డెర రాజుల సంఘం ప్రతినిధులు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## 2026 జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో సిపిఐ బహిరంగ సభ వాలు పోస్టర్ ఆవిష్కరణ

అక్షర కలం నాంపల్లి



నాంపల్లి మండల కేంద్రం చౌరస్తానందు మంగళవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ వందేళ్లు శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు, శతవసంత ఉత్సవాలు పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయి. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది. భూమికోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తికై నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీది.

## ప్రజాహితమే ప్రథమ లక్ష్యం కావాలి...

నందికొండ మున్సిపాలిటీ ఎన్నికలపై ప్రజలకు

విజ్ఞప్తి చేసిన సమాచార హక్కు--మానవ హక్కు లా సమితి సభ్యులు....




అక్షర కలం నాగార్జునసాగర్....

నందికొండ మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు ప్రజాహితాన్ని తమ ప్రధాన అజెండాగా పెట్టుకోవాలని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఓటు వేసే మున్సిపాలిటీ ప్రజలకు సమాచార హక్కు--మానవ హక్కు లా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, స్వలాభం కోసం కాకుండా, ప్రజా ప్రయోజనాలు, సంక్షేమాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, సౌలభ్యాలు, ప్రజా రక్షణ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని వారు ఓటర్లకు పిలుపునిచ్చారు.ప్రతి అభ్యర్థి రోజువారీ దినచర్యలో భాగంగా కనీసం రోజుకు 12 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలు విని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజల ముందే ప్రమాణం చేయాలని కోరారు. అలాగే మున్సిపాలిటీలో తీవ్ర తరంగా మారుతున్న కోతులు, వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించే దిశగా స్పష్టమైన ప్రణాళికలు, అమలు సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రజల భద్రత, పరిశుభ్రత, పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతమే ఎన్నికల అసలైన ప్రమాణాలని తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపగలిగే, బాధ్యతాయుత పాలన అందించే అభ్యర్థులను ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని కోరారు.

## సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

చెల్లింపులు, పెండింగ్ ఆర్అండ్ఆర్ సమస్యలన్నింటిని అందించాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

డిండి ఎత్తిపోతుల పథకం కింద భూసేకరణ, పునరావాస సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) మండలం డిండి సమీపంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం డిండిలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో నిర్మాణంలో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం పై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారుల ద్వారా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను అడగ్గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఎలమందయ్య, యాదన్ కుమార్ లు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ మూడు లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను 6190 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ తదితర పనులకు ఇప్పటివరకు 4450 కోట్ల రూపాయల చెల్లింపులు సైతం పూర్తయినట్లు తెలిపారు. హెడ్ వర్క్ కు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకున్నందున పనులు ఊపందుకున్నాయని, 7 ప్యాకేజీలలో ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాజక్ట్ పనులలో భాగంగా అక్కడక్కడ భూ సేకరణ సమస్యలు, ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ భూసేకరణ చెల్లింపులు, పెండింగ్ ఆర్ అండ్ ఆర్ సమస్యలన్నింటిని తనకు సమర్పించాలని ఆదేశించారు. అవార్డు జారీ చేసినప్పటికీ ఇంకా ఎక్కడైనా చెల్లింపులు జరగని చోట త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే భవిష్యత్తు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులపై కూడా పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశించారు. దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955